# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net    http://www.TeluguJyothi.com    July – August 2011




# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

16 St. James Street, Monroe Twp, NJ 08831

# తెలుగు జ్యోతి

సంపుటి: 28    సంచిక: 4

జూలై – ఆగస్టు 2011



**Board of Trustees**
**April 2010 – March 2012**

**President**
***Anand Paluri***
16 St. James Street
Monroe Twp, NJ 08831
(732) 656-1913
president@tfas.net

**Vice-President**
***Girija Kolluri***
4 Stonemeadow Ct
Plainsboro, NJ 08536
(609) 799-6303
vicepresident@tfas.net

**Secretary**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Usha Akella***
(908) 203-1060
events@tfas.net

**Youth Services**
***Bindu Madiraju***
(732) 609-1836
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Anantha Sudhaker Uppala***
(908) 251-5330
info@tfas.net

**Community Affairs**
***Jayanarayana Kureti***
(919) 667-8040
community@tfas.net

**Advisors**
***Dr. Satyaveni Rao***
***Mr. Damodar Gedala***
***Dr. Murty Bhavaraju***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com
**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.
**Members of the Editorial Committee:** Jayanarayana Kureti


## మామాట

"ఎరిక పిడికెడు ధనం" అన్నది మన పెద్దల మాట. అదే ఈనాడు సోషల్ నెట్ వర్కింగ్ గా చలామణి అవుతోంది. తె.క.స. వేసవి వనభోజన వేడుకలు జయప్రదం గా ముగిసాయి. ఆ చాయాచిత్రాల్ని ఈ నెల ముఖచిత్రం గా చూడవచ్చు మీరు ఈ వేడుకలకి హాజరయి వున్నట్టయితే, అక్కడ మీరు కలిసిన స్నేహితుల్ని మర్చిపోకుండా ఆ స్నేహబంధాన్ని పటిష్టం చేసుకోండి. ఈ బంధాలే పరాయిదేశం లో మనకి శ్రీరామ రక్ష.

తెలుగు సంస్కృతి అంటే సాహిత్య, సంగీతాలు మాత్రమే కాదు. సంస్కృతి అంటే ఏమిటి అనేదాన్ని స్థూలం గా చెప్పాలంటే భాష, భోజనం, వస్త్రధారణ మరియు మన పండుగలు. ఈ నాలుగు విలువల మీద ఆధారపడి తెలుగు కళా సమితి మన తెలుగు సంస్కృతి ని పటిష్టం చెయ్యడానికి కృషి చేస్తోంది. మన భాషా వికాసానికి సోదర సభ్యులచే తెలుగు బళ్ళు నడపబడుతున్నాయి. ఉగాది, సంక్రాంతి మరియు దీపావళి పండగల్ని సామూహికం గా సంబరం గా జరుపుకోవడం, ఈ మన భోజనాలు, వస్త్ర ధారణ ప్రోత్సహించడం జరుగుతోంది. దీనికి మన వంతుగా ఏం చెయ్యాలి? చాలా సులభం. బర్గర్లు, పిజ్జా లతో బాటు మీ పిల్లలకి గోంగూర పచ్చడి , ఆవకాయ పరిచయం చేయడం, వీలయినంత వరకు వాళ్లతో తెలుగులో సంభాషించడం, అమ్మాయిలయితే పంజాబీ డ్రెస్సులతో పాటు మన పట్టు పరికిణీ-ఓణీలు; అబ్బాయిలకి కుర్తా పైజామా లతో పాటు పంచ-కండువా ధరించేటట్టు చూడడం. తెలుగు కళా సమితి కార్యక్రమాలకి క్రమం తప్పకుండా హాజరవడం. వేసవి సెలవులకి మీ వూరు వెళ్లిన ట్లయితే వచ్చేటప్పుడు కొత్తగా వచ్చిన తెలుగు బాల శిక్ష, అమ్మాయిలకి పరికిణీ-ఓణీలు, అబ్బాయిలకి పంచ-కండువాలు తప్పక పట్టుకు రండి. ఫ్యాషన్ కాదంటారా. మనమందరం మొదలెడితే అదే ఫ్యాషనవుతుంది. ఒకప్పుడు అమెరికాలో "అమ్మో ఆవకాయా" అనేవారు. మరిప్పుడు. తెల్లవాడు కూడా లొట్టలేసుకుంటూ ఆవకాయ తింటున్నాడు. కాదంటారా ...


భవదీయుడు **దివాకర్ పేరి**

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From TFAS – President Anand Paluri | 5 |
| నాట్స్ సంబరాలు - చిత్రాలు | 6 |
| సహకారం - శ్రీ వెల్లంకి సత్యనారాయణ రావు | 6 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాథం | 7 |
| గుర్తింపు - శ్యామలాదేవి దశిక | 11 |
| అభి'మతం' - అనుపమ గుళ్ళపల్లి | 17 |
| అపూర్వ కళాకారిణి– సూర్యకుమారి - చల్లా సత్యవతి | 22 |
| సుబ్బిగాడి పెళ్లి - దివాకర్ పేరి | 25 |
| భేకోపనిషత్ -సంకలనం - కామేశ్వర పావనరాం | 29 |
| పరిశోషణం - డాక్టర్ వైదేహి శశిధర్ | 32 |
| ప్రైవేట్ క్లాస్ - చింతపల్లి గిరిజాశంకర్ | 33 |
| నర్సింగ్ హోం లో నానమ్మ - ఉమ ఇయ్యుణ్ణి | 35 |
| ఎన్నాళ్ళకో - వై. ముకుంద రామారావు | 36 |
| మంచు కురిసిన వేళ - మాలతి నిడదవోలు | 37 |


**Cover:** తె.క.స. వేసవి వనభోజనాలు - చిత్ర మాలిక


The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**



తె.క.స.సభ్యులకు,మిత్రులకు నా నమస్కారములు.
So the summer is in full swing after a brutal winter. In the summer several celebrities come from India, on a regular basis and TFAS is called upon to support and participate in these events. The challenge for the TFAS Executive Committee is to keep our core values and integrity intact, while selectively supporting events that reflect our charter. We have so far maintained these values by supporting only those related to arts, culture and literature and stay away from purely religious, political or caste based. Although this may not jell-well with some, we will keep it that way since this organization is formed with the core values to support arts, literature and culture. I hope you understand when we ask to be excused; nothing personal.

One of the major events that took place since our last publication was the North America Telugu Society (NATS) Sambaralu during the July $4^{th}$ weekend. TFAS was asked to present two items as a part of this Sambaralu, which we did and I hope you all enjoyed it. I must say that I was very nervous about the success of the event as it was being planned in a grand way and I did not have prior knowledge of the working of the main organizers. TFAS EC rendered a helping hand to the extent we were asked. I attended the three-day event. I am sure that an event of this magnitude will have some small hiccups; but overall I think it was conducted very well. As such, majority of the performers and participants were locally based and have performed on TFAS stage for several years. I congratulate the NATS team for successfully undertaking this program. TFAS EC also had representation at the TANA program in California, which was successful as well. Members of our EC assisted TANA in conducting local competitions leading up to the main event.

TFAS's conducted the Annual Picnic on Sunday, August 7th, at the Johnson Park in Piscataway. We have made it a free (no entry fee) event to the participants. However, we continue to solicit donors to come forward and make generous contributions to enable TFAS to meet the expenses. We had several community events at the picnic, which included clothing, food and toy drive as well as summer reading for kids.

Our next major event will be Deepavali function, which is being planned for **October $29^{th}$**. More details will be forthcoming about this event. As always, if you have any new ideas you would like us to consider, please do call any of the TFAS EC members. We will conduct music, dance and literary competitions leading up to the event.

During the end of July, the EC, along with some senior/founding members of TFAS, will be having a retreat to discuss TFAS activities moving forward and on how to solidify the base of the organization. One of the questions that keeps me up at night is *How come NATS/TANA/ATA were able to raise over half a million dollars for one event in one fund raising event while TFAS struggles to get enough funding to get a permanent building to support various cultural activities in NJ*. I am willing to listen to any creative idea to fulfill the dream of founding fathers of this organization, which is to ensure that our kids and their kids can learn and perform Indian music and dances while they are exposed to our culture and values.

We conducted a Carnatic, semi-classical and devotional vocal and Veena concert on May $22^{nd}$ at the TV Asia Studio in Edison. Dr. Smt. Dwaram Lakshmi garu and Smt. Emani Kalyani garu performed to the enjoyment of audience from 4 years to 84 years. Over 75 classical music lovers graced this event that gave immense satisfaction to all who organized and witnessed a culturally rich and traditionally timeless music from two prominent musicians from India. Our EC also assisted in conducting music classes by Sri Ramachari garu.

I am looking forward to seeing you at our next program. Please visit **www.tfas.net** and continue to look for our upcoming programs. I solicit your continued support in making TFAS the Organization of choice for Telugu people. Until next time,

Your President
**Anand Paluri**

### Summer Concert Series: TFAS PresentsSmt. Dr. Dwaram Lakshmi garu and Smt. Emani Kalyan

As a part of the summer concert series, TFAS hosted a joint concert by Smt. Dr. Dwaram Lakshmi garu and Smt. Emani Kalyani garu on May 22, 2011 at the TV ASIA studio in Edison. True classical music lovers attended this event. Dwaram Lakshmi Garu through her melodious renditions of classical and semi classical and devotional songs had the audience spell bound. Emani Kalyani Garu gave a scintillating Veena concert which had the Veena lovers in the audience in a trance. TFAS thanks Laxmi Devineni Garu with her help in securing the TVASIA location and for all her support for the event. True to the ideals of TFAS, this dual concert was a success and matched TFAS ideals and principles.





## నాట్స్ సంబరాల్లో తెలుగు కళా సమితి




# సహకారం

**- వెల్లంకి వెంకట సత్యనారాయణ రావు**

పరస్పరం ఉభయుల మధ్య ఉండాలేంతో  సహకారం
సహకరించనిదే బ్రతుకే శూన్యం మన మధ్యేందుకు దూరం
చేతులు రెండూ కలవకపోతే మ్రోగేదేలా చప్పట్లు
కన్నులు కన్నులు కలిస్తేనేగా మనసున మల్లెలు పూసేది
 చేతులకున్న ఐదు వేళ్ళకూ ఉంటుందేంతో సహకారం
ముద్దను చేసీ అందిస్తేనే నోరు గుటుక్కున మ్రింగేదీ
కాలికి గ్రుచ్చిన ముల్లును చూస్తూ కూర్చుంటాయా చేతులు
కంటికి నీరూ వచ్చిందంటే తుడిచేదేవరూ చేతులు కావా
 మాటలు పలికే నోటికన్నా సాయం చేసే చేతులు మిన్న
ఆ చేతులు ముడిచీ కూర్చుని ఉంటె జరిగేదంతా సున్నా
నింగికి నేలా, నేలకి నీరూ,  నీటికి అగ్నీ అగ్నికి గాలీ
సహకరించుకుంటేనే సౌభాగ్యం వికటిస్తేనే ప్రళయం

 క్షేమంగా గమ్యం చేరాలంటే డ్రైవరు దక్షుడు కావాలి
ఇంజను, ఆయిలు, టయిర్లూ గాలీ, స్క్రూలూ నట్లూ సరిగా ఉండీ
రోడ్లూ ట్రాఫ్ఫిక్ సహకరించాలి, వాతావరణం అనుకూలించీ
కాలం ఖర్మం కలిసి రావాలి అప్పుడు గమ్యం చేరేది
 గురువులు చెప్పిన పాఠం వింటూ శ్రద్ధగా చదువుకోవాలి
అర్థమవ్వాలి, జ్ఞాప్తికుండాలి, చదివిన ప్రశ్నలు రావాలి
చేయీ పెన్నూ బల్లా పేపర్ ఒకదానికొకటి సహకరించాలి
మనసు బాగుండాలి పరీక్ష వ్రాయాలి అప్పుడు కాదా పాసయ్యేది
 సహకరించని గుర్రానికెలా చెరువున నీటిని త్రాగిస్తాము
పిల్లల మధ్యా పెద్దల మధ్యా సఖ్యత ఎంతో ఉండాలి
మూతి ముడుచుకుని కూర్చున్నారంటే ఎవరేమ్చేస్తారెవరైనా
పంతం పట్టూ సడలాలి, సహకరించుకుని సాగాలి.

# మెఱపులు: వివిధ దేశాలలో భారతీయులు

- వేమూరి వేంకటరామనాధం

భారతీయుల స్వస్థానం భారతదేశం. కాని ప్రపంచ చిత్రపటం ఎదురుగా పెట్టుకొని చూస్తే, అందులోని చాల దేశాలలో భారతీయుల సంఖ్యలు ఆకాశంలోని చుక్కలలాగా మెఱుస్తూ ఉంటాయి. మింటిలోని చుక్కలు - దూరం కారణంగా-అన్నీ దరిదాపు ఒకటిగా కనిపించినా, వివిధదేశాలలో గల భారతీయుల జనసంఖ్యలు బహువిధంగా ఉన్నాయి. ఇది సహజమే. తమ జన్మస్థానం అయిన భారతదేశంలో కాక, మిగత దేశాలకు వలస పోయిన భారతీయుల సంఖ్యలు కొన్నింటిలో కొలదిగాను, మఱి కొన్నింటిలో అధికంగాను ఉన్నాయి. దీని ముఖ్యకారణం బహువిధాలుగా సూచించవచ్చును. (1) భాషాసాన్నిహిత్యము. భారతదేశం లోని ప్రధాన భాష ఇంగ్లీషు కాకపోయినా, అది బాగా తెలిసిన జనాభా ఎక్కువగా ఉంది. ఇంగ్లీషు దేశభాషగా గల అమెరికా, కెనడా, ఇంగ్లండు, ఆస్ట్రేలియా వంటి ప్రదేశాలలో ఆంగ్లం వచ్చిన వలసవారికి జీవన సౌలభ్యం ఉంటుంది. ఉద్యోగలభ్యతలోను దైనికప్రవర్తన క్రమం లోను కొంత ప్రత్యేకమైన వీలు ఉంటుంది. నలుగురితో పాటు ఉద్యోగ విషయాలలోను, సంభాషణ క్రమం లోను కొంతగా సమానత్వం లభిస్తుంది. నిజానికి ఎన్నో ఉదాహరణలున్నాయి. ఆ(వి)దేశాలలో స్వదేశీయుల కన్న అధికప్రశస్తిగల స్థానాలు భారతీయులు - వలస వచ్చినవారు - ఆక్రమిస్తున్నట్లు. మఱొక విధంగా చెప్ప వలెనంటే, కాలక్రమాన, తొలుత తమకో, తమ తల్లితండ్రులకో జన్మస్థానమైన భారతదేశంలో కన్న వలస వచ్చి దిగబడిన యీ క్రొత్తదేశాలలోని జనవర్గంతో అన్నివిధాల సమాన-ఉన్నత-స్థానం గడించటం సహజపరిణామాలలో ఒకటి అవుతుంది. (కాని, ఒక దురదృష్ట పరిస్థితిని మనం అక్కడక్కడ గమనిస్తూనే ఉంటాము. స్వదేశస్థుల తో సమానంగా వేతనం ముట్టుతుందా అన్న ప్రశ్నతో పాటు, వారితో వలెనే పనిచేయుగంటలు పరిమితంగా ఉంటాయా అన్న ప్రశ్న కూడ మనం మఱచి పోరాదు. ఉద్యోగ పరిస్థితులు సన్నగిల్లిన దినాలలో ఈ ప్రశ్నలు మఱింత బలవంతమవుతాయి.) (2)కొన్ని అభివృద్ధి చెందుతున్న దేశాలలో స్థానీయులకు ఎన్నోవిధాలయిన ఆధునిక పారిశ్రామిక దక్షతలు ఉండకపోవచ్చును. వారి పరిశ్రమలు అభివృద్ధి చెందవలెనంటే, వలసిన దక్షత గల విదేశీయులను రప్పించుకొన వలసియుంటుంది. ఈ కారణంగా ఎందఱో భారతీయులు మధ్య-ప్రాచ్య దేశాలకు, ఆఫ్రికన్ దేశాలకు వలస వెళ్ళటం తటస్థిస్తుంది. స్థానిక పరిస్థితులను బట్టి, వారు ఆదేశాలలో ఎంతకాలం ఉంటారో నిర్ణయమవుతుంది. ప్రధమంగా కొద్దిదినాల ఉద్యోగ సంపాదనకారణంగా వెళ్ళి క్రమంగా ఆయాదేశాలలో ఇఱికి పోయిన భారతీయులు లేకపోలేదు. కాని వారి సంఖ్య ఎంతో అధికంగా ఉండదు. (3) ఈ సందర్భంలో వ్యాపారం నిమిత్తం అన్నిదేశలలోను వ్యాపించియున్న భారతీయబృందాలను గుఱించి ఒక మాట చెప్పవలసియుంది. క్యూరసావు వంటి చిన్న దూరద్వీపంలో కూడ అతిస్వల్పసంఖ్యలో భారతీయ వ్యాపారస్థులున్నారు, స్థిరపడినట్లుగా.

ఈ సందర్భంలో విదేశాలలో భారతీయులున్న కారణంగా భారతదేశానికి కలిగే ఒక ముఖ్య ప్రయోజనం గమనించుదాం. వారు వివిధ కారణాలుగా తమ సంపాదనలో కొంతభాగం భారతదేశానికి ప్రతి యేడు పంపటం సంభవిస్తుంది. ఇది మన దేశానికి ఎంత ఫలదాయకమో, అర్థశాస్త్రవిజ్ఞానులకు నేను చెప్పనవసరం లేదు. "ఇండియా ఎబ్రాడ్" పత్రిక ప్రకారం (డిసెంబరు 31, 2010, పేజి 14) 2010 లో ఇలాంటి ఆదాయం భారత దేశానికి $55 బిలియన్లు. ప్రపంచం లెక్కలలో ఇది యొక అత్యధికమైన మొత్తంగా పరిగణించవచ్చును. మఱొక విషయం: ఇందులో కొంతభాగం సంపాదన కొఱకు ఇతర దేశాలకు వెళ్ళిన భారతీయులు భారతదేశంలోని తమ బంధుకోటికి - లేక తమ స్వంత పేరునకు -పంపే ధనం. భారతదేశం యొక్క అంతర్జాతీయ-ఆదాయవ్యయ పట్టికలో ఈ మొత్తానికి ప్రముఖ స్థానం ఉంటుంది.

భారతీయులు ప్రధానంగా వలస వెళ్ళిన దేశాలను ఈ క్రింది పట్టిక సూచిస్తుంది. (మూలం: "ఇండియా ఎబ్రాడ్" సంచిక, జనవరి 2011, పేజి A11). **ప్రవాస భారతీయుల సంఖ్య వేలలో సూచించ బడినది.**

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation**

**Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance**

**High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

**మిలియన్ కు మించి:**

**అమెరికా: 2,235; కెనడా: 1,000; యు.కె.: 1,500; సౌదీ అరేబియా: 1,789; యు.ఎ.ఈ.: 1,703; సౌత్ ఆఫ్రికా: 1,208; మలేషియా: 2,050; శ్రీలంక: 1,601.**

**500,000 నుండి మిలియన్ దాక:**

**ట్రినిడాడ్: 552; కువయిత్: 579; కాటార్: 500; ఓమాన్: 558; మారిషస్: 882; నేపాల్: 600; సింగపూర్: 590; ఆస్ట్రేలియా: 448.**

**250,000 నుండి 500,000 దాక:**

**గయానా: 320; రి-యూనియన్ ఐలండ్స్ (ఫ్రాన్సు): 275; ఫిజి: 314; బహరెయిన్: 350.**

**250,00 కంటె తక్కువ:**

**సురీనాం: 140; నెదర్ లాండ్సు: 201; యెమెన్: 111; థైలాండు: 150; న్యూజిలాండు: 107; గ్వాడలూపె/సెంట్ మార్టినెజ్: 140.**

పై అంకెలపట్టికలో మన మెఱిగిన దేశాలెన్నో కనపడవు. కారణం ఆ పట్టికను తయారు చేసినవారు. "ప్రముఖం"గా (సంఖ్యలలో) భారతీయులు ఉన్న దేశాలను మాత్రమే సూచించారు. ఉదాహరణకు ఆ పట్టికలో కెనియా లేదు. నేనచ్చట కొన్నాళ్ళు యు.యన్. పని మీద నివసించినప్పుడు నాకు ఎందఱో భారతీయులు అక్కడ కనపడ్డారు. కాని తెలుగువారి సంఖ్య తక్కువ; అలాగే కన్నడిగులు, తమిళులు, మళయాళీల సంఖ్యలు. నైరోబీలో ఒక సంఘం ఉండేది - తెలుగు వారికి ప్రత్యేకంగా కాదు (ఇక్కడ లాగా)- ఈ నాలుగు భాషాకూటములు కలిసి. పై సంఖ్యల సంబంధమైన ఒక విశిష్ట విషయం మనం గమనించ తగినదిగా నాకు తోచి యిక్కడ నివేదిస్తున్నాను. శ్రీలంకలో భారతీయుల సంఖ్య ఎక్కువగా ఉండటమే కాక, ప్రధానంగా ఒక కోణంలో ఉండటం వలన చాల యేండ్లుగా తమకొక ప్రత్యేక దేశంగా తమ భాగం ఏర్పడవలెనని పోరాటం సాగించారు. (అందులో ఎందఱో మరణించారు కూడ). ఆ ప్రచండ - అంతఃకలహం క్రమంగా సద్దుకొన్నది.

మఱొక ఆకళించదగిన విషయం ఉంది. గయానాలో ఇండియన్ల సంఖ్య పై పట్టిక ప్రకారం తక్కువ అయినా, అక్కడి స్థానిక జనసంఖ్యతో పోటిపడి ప్రభుత్వం కూడ వారు కొన్ని యేళ్ళగా నడిపారు. సురినాం వంటి కొన్ని చిన్న ప్రదేశాలలో కూడ భారతీయుల పాలు కొంత ఘనంగా ఉంటుంది. ఈ వ్యాసం ముగింపులో ఒక ముఖ్య - ఆర్థిక విషయం గూర్చి సూక్ష్మంగా తెలియ చేస్తాను. ఎన్నో వెనుక బడ్డ దేశాలలో – లేక అభివృద్ధినందుతున్న దేశాలలో అచ్చటి జనుల సగటు ఆదాయం తక్కువ శ్రేణిలో ఉంటుంది. ఉద్యోగం మీద ఆ హ్వానింపబడియో, తమంతట తాము పొందగలిగిన సౌకర్యం - ఉ. విద్య వలన - కలిగియో అక్కడ చేరేవారిని "పరాయి" వారుగా అచ్చటి దేశీయులు పరిగణిస్తారు. ఇది ఒక విధంగా సహజమే. పైగా ఇలావలస వచ్చిన వారి జీతాలు, ఆదాయాలు – అనేక కారణాల వాళ్ళ _ దేశీయులకు గిట్టే మొత్తములను ఎంతో మించియుంటాయి. ఈ ఆర్థిక - అసమానతల వలన ఎందఱో దేశీయులకు కొంచంగా "గుబ్బు" కలుగుతుంది. దీని వలన అక్కడ పనిచేస్తున్న విదేశీయులకు స్వదేశస్థులకు మధ్య ఏ కొంతగానో భేదభావాలు కల్గటం మొదలుపెడతాయి. "ఈ" పరదేశస్థుడు "ఇక్కడ" ఎందుకు ఉన్నడు అన్న ప్రశ్నకు కూలంకషంగా ఆర్థిక విజ్ఞానంతో చర్చించుకొనే ఇచ్ఛ గాని, కారణ విజ్ఞత కాని చాల మంది దేశాయులకు ఉండదు. పైగా వీరి దైనిక జీవనక్రమాలు వారికి ఏ కొంతగానో ఈర్ష్యను కలిగిస్తాయి.

ఈ వరుసను మఱింతగా ఆలోచిస్తే, కొన్ని (ముఖ్యంగా ఆఫ్రికన్) దేశాలలో వలసవచ్చిన భారతీయులకు (బహుశః ఇతర విదేశస్థులకు కూడ) కొంతగా అపాయకరమైన పరిస్థితులు చెలరేగుతాయి. తమ స్వరక్షణ కోసం, తమ కుటుంబాల సంరక్షణ కోసం, వారు ప్రత్యేకంగా జాగ్రత్త వహించవలసి యుంటుంది. ఇంటికి బందోబస్తు, తమ కదలికలలో ప్రత్యేక జాగ్రత, కావలసి యుంటుంది. ఒక విధంగా ఆలోచిస్తే, క్రమంగా ఇవి వారికి అలవాటు అవుతాయి; కాని మౌలికంగా వారికి అక్కడివారు కలిగించే భయము, అస్వస్థత మనం గమనించాలి. మఱి వీరక్కడ ఎందుకు ఉంటారు అంటే, ఉద్యోగ వాంఛ, అంతకు మించి దేశాంతరముల నుండి దక్కే ప్రత్యేక ఆహ్వానాలు,మనం త్రోసిపేయలేని కారణాలు. మఱి వీరిని ఆయాదేశీయులెందుకు రానిస్తారు అంటే, పైకాణాలు తలక్రిందులుగా గమనించాలి; వీరి ఉద్యోగ దక్షత, దేశానికి క్రమంగా వీరు కలిగించే సౌభాగ్యం ముఖ్య కారణాలు. ఇవి ఇంకా ఎన్ని ఏళ్ళుగానో ఉంటాయి, పరాయి దేశాల నుండి - భారతదేశం నుండి వలసే - వారికి ఆధునిక వ్యవహారజ్ఞత దిగుమతి చేసికొన వలసిన అవసరం ఏకొంతగానో ఉంటూనే ఉంటుంది.

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**<u>Office Hours:</u>**
Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

# గుర్తింపు

- శ్యామలాదేవి దశిక, North Brunswick, NJ

మా అమ్మాయి పెళ్ళి చేసుకున్న తర్వాత మా వారి సంగతేమో కానీ, నాకు మాత్రం మన కమ్యూనిటీలో మంచి గుర్తింపొచ్చింది! అంత వరకు పెద్దగా పట్టించుకోని G.P.A. సభ్యులు తల్లి లెవెల్ నుంచి అత్తగారి లెవెల్ కు ఎదిగిన నన్ను, చూసినప్పుడల్లా "హలో" చెప్పడం మొదలుపెట్టారు. అంతే కాకుండా అందులో బాగా పేరున్నవారు, ప్రముఖులు నేను ముందు ముందు ఇంకా ఎదగగలనని పసిగట్టేసి, ఎందుకయినా మంచిదని వారి పక్కన నాకు స్థానం ఇవ్వడం మొదలు పెట్టారు! చెప్పొద్దూ అంత గొప్ప వాళ్ళ మధ్య కూర్చునే అవకాశం దొరికినందుకు ఆనందంతో ఉబ్బి తబ్బిబ్బయి పోయాను! ఎందుకంటారా? మరి ఆ "G.P.A." అదేనండీ గ్రాండ్ పేరెంట్స్ అసోసియేషన్ లో వున్నవాళ్ళు సామాన్యులా?

వాళ్ళలో ఒక్కక్కరికి ఎంత విజ్ఞానం ... ఎంత అనుభవం ... అన్నింటికీ మించి అందులో అడుగు పెట్టాలంటే ఎంత అదృష్టం చేసుకోవాలి!! ఏ సందర్భం వచ్చినా అందరూ కలుసుకుంటూ వాళ్ళ అనుభవాలను తోటి వారితో పంచుకుంటూ, నా లాంటి వారికి ఆదర్శప్రాయంగా వుంటున్న ఎందరో మహానుభావురాండ్రులకు నిలయంగా వుంటున్న సంస్థ అది. వారి సలహాలు, సూచనలు, వాళ్ళ వెనక నడిచే నా లాంటి వాళ్ళకు వారు చేసే ఉపదేశాలు, హెచ్చరికలు ఎంత విలువైనవీ ఎంత అముల్యమైనవీ ... ఎలా అంటారా ? ఉదాహరణకు

"పిల్లల్ని కనడం వాళ్ళ స్వవిషయం, మనకెందుకూ అని మాట్లాడకుండా ఊరుకునేరు. ఎప్పుడు కనాలనుకుంటున్నారో అప్పుడప్పుడూ అడుగుతూ వుండండి. లేకపోతే మాలాగా వున్న పళంగా వుంటున్న ఊరుని, వున్నవాకిలిని వదిలేసుకోవాల్సి వస్తుంది. ఈ పిల్లలకు వాళ్ళ వీలే ముఖ్యంగాని మన ఇబ్బందులూ, మన ప్లాన్లు వాళ్లకు అవసరం లేదండోయ్. జాగ్రత్త .... జాగ్రత్త" అంటారు జానకి గారు.

"నువ్వు పిల్లల్ని కనేయ్. నేను చూసుకుంటాలే" అని తొందరపడి నేను చేసినట్టు వాగ్దానాలు అవీ చెయ్యకండి. ఆ తర్వాత పీక్కు చావాలి" అంటూ హెచ్చరిస్తారు హేమలత గారు!!

"ఇప్పుడే లైఫ్ ఎంజాయ్ చెయ్యండి! మీరు ఎక్కడికెళ్ళాలన్నా, ఏం చూడాలన్నా వెంటనే చేసేయండి. రేపు మనవలు-మనవరాళ్ళు వచ్చాక ఇవన్నీ బంద్!" అంటూ మన భవిష్యత్తుని కళ్ళ ముందుంచుతారు కోమలగారు.

"మనం పిల్లల్ని కనే వయసులో మన పేరెంట్స్ దగ్గర లేకుండా ఇలా దేశాలు వచ్చి నానా తిప్పలూ పడ్డాం. ఇప్పుడు మళ్లీ పిల్లల్ని సాకాలనడం అన్యాయం" అంటూ తన నిరసనను వెలిబుచ్చుతారు నిర్మలా రావుగారు!


"అప్పటి ఓపికలు వేరు. ఆ ఓపిక ఇప్పుడు రమ్మంటే ఎక్కడ వస్తుందీ? అదీ కాక అప్పుడు పిల్లల్ని మనకు చేతనైనట్టు పెంచుకున్నాం. ఇప్పుడు అట్లా కాదే. వాళ్ళ రూల్స్ ప్రకారం, వాళ్ళఇష్టానుసారం పెంచాలి. ఏ కాస్త తేడా వచ్చినా మనపని గోవిందా!!" అని అంటారు అటు కూతురి పిల్లల్ని, ఇటు కొడుకు పిల్లల్నిపెంచి తల బొప్పి కట్టించుకున్న భవానిగారు.

"వాళ్ళ అవసరాలకు మనం కావాలి, కానీ వాళ్ళకు మనమీద వీశమెత్తు నమ్మకం కూడ వుండదు. ఓ చెంప మనచేత అన్నీ చేయించుకుంటూనే 'ఆర్ యూ షూర్ యు కెన్ హాండిల్?' అంటూ ఇమ్మిగ్రేషన్ వాళ్ళు చూసినట్టు మనవంక అనుమానంగా చూస్తారు" అంటూ తన కోపాన్ని ప్రకటిస్తూ వుంటారు పార్వతిగారు.

"ఎవైలబుల్ గా వుంటే ఇలాంటి పాట్లు పడాల్సివస్తుందనే నేను ఉద్యోగం వదలకుండా పట్టుక్కూర్చున్నాను" అంటూ తన అసలు రహస్యం బైట పెట్టారు రాధారాణి గారు!

ఇలా గ్రాండ్ పేరెంట్స్ అసోసియేషన్ ఆడవాళ్లందరూ అడపాదడపా చర్చలు జరుపుకుంటూ వాళ్ళ విజ్ఞానాన్ని తోటివారితో పంచుకుంటున్నప్పుడు, పక్కనే వున్న తాతగార్లు కూడ సంభాషణలో తల దూరుస్తూ వుంటారు.

"మాకంటే మీరు ఎన్నో రెట్లు నయం. మీ ఆడవాళ్లకు గ్రాండ్ మదర్ గా మంచి గుర్తింపు, తోటి ఆడవాళ్ళ దగ్గరనుంచి టన్నుల కొద్దీ సానుభూతి వుంటుంది. మా మగాళ్ళనే ఎవరూ పట్టించుకోరు" అంటూ విచారాన్ని వ్యక్తపరుస్తారు విష్ణుమూర్తిగారు.



Raja Kanukollu
Broker Associate

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a *FREE* Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

Century 21 Real Estate for Your World

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com



ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

"ఈ వయసులో కూడా ఇంకా పనిచేస్తూ అలిసిపోయి ఇంటికి వచ్చే నాకు మా ఆవిడ దర్శన భాగ్యమే వుండదు. ఎప్పుడు ఏ పిల్లల ఇంటికి వెళ్తుందో, ఎన్నాళ్ళుంటుందో, ఎప్పుడు వస్తుందో ఆ దేముడికే ఎరుక! మా పిల్లలకు నా భార్య కావాలి గాని నేను అక్కరలేదు" అంటూ వాపోతారు వాసుదేవరావుగారు.


"ముప్పై ఐదేళ్లు కంపెనీకి గొడ్డు చాకిరీ చేసి రిటైరై హాయిగా బతుకుదామనుకున్నాను. కానీ రిటైరైన మర్నాటి నుంచి, 'తాతా టేక్ మి దేర్, గ్రాండ్ పా డ్రాప్ మి హియర్, తాతా డోంట్ ఫర్ గెట్ టు పిక్ మి అప్' అంటూ నా గ్రాండ్ చిల్డ్రన్ ఇచ్చిన డ్రైవర్ ఉద్యోగంతో రోజంతా రోడ్డు మీదే" అంటారు రెడ్డిగారు.

ఇలా వారి అనుభవాలు వింటూ పెద్దవారితో పరిచయాలు పెంచుకున్న నేను, వాళ్ళు ఊహించి నట్లే జి. పీ. ఏ. తరఫున భావితరాలవారికి ఒక సరికొత్త సందేశమిచ్చే స్థాయికి ఎదిగిపోయాను! నిన్నగాక మొన్న ఏదో ఒక్క పెళ్లి చేసి, గ్రాండ్ చిల్డ్రన్ రాకుండానే ఎంతో ప్రతిష్టాత్మకమైన ఈ గ్రాండ్ పేరెంట్స్ అసోసియేషన్ లో దూరిపోయి ఇంత పాపులారిటీని ఎలా సంపాదించానా అని చాలా మంది అనుమానిస్తూ నన్ను చూసి అసూయ పడటం నేను గమనించాను. కానీ నేను ఎంత కష్టపడి సంపాదించుకున్నానో వాళ్ళకు తెలీదు. అసలు ఏమైందంటే ... పెళ్ళి అయి మా అమ్మాయి దాని ఇంటికి అది వెళ్ళగానే మావారు ఇదే ఛాన్స్ అని ఓ నెల రోజులపాటు ఇండియా ప్రయాణం పెట్టేసారు. అక్కడ వున్నన్ని రోజులు నన్ను ఎక్కించిన రైలు ఎక్కించ కుండా, చూపించిన డ్రైవర్ని చూపించకుండా ఆయన ఇష్టం వచ్చినట్టు తిప్పారు. మా విహారయాత్ర మధ్యలో మా అమ్మాయి-అల్లుడి దగ్గరనుంచి "We have a news to tell you, we will announce it soon" అంటూ అదేమిటో చెప్పకుండా బాంబు లాంటి ఈ మైల్ వచ్చింది. ఇద్దరం ఆశ్చర్యంతో పాటు, నేనూ అందరి ఆడవాళ్ళ లాగానే ఏదో వుహించుకోవడం వగైరా జరిగాయి. తర్వాత వారం రోజులకు, "We are proud parents of Rani. She is two weeks old- - - beautiful- - -" అంటూ ఆటంబాంబు లాంటి ఇంకో ఈ మైల్ వచ్చింది. పెళ్లి అయి రెండు నెలలన్నా కాలేదు, అప్పుడే పిల్లను పెంచుకోవడమేమిటి? ఇలాంటి ఆలోచన వున్నట్టు మాటవరసకైనా అనలేదే అని అనుకుంటూ ఏమీ అర్థం కాక ఫైల్ ఓపెన్ చేసాం. మా అమ్మాయి ఒళ్ళో దర్జాగా కూర్చున్న కుక్కపిల్లను చూసి ఒకరి ముఖాలు ఒకరం చూసుకొని దీనికా ఇంత బిల్డప్ ఇచ్చారు అని ఒకటే నవ్వుకుని ఆ సంగతి అంతటితో మర్చిపోయాం!

ఆ తర్వాత కొద్ది రోజులకు మా హనీమూన్ యాత్ర ముగించుకుని ఇంటికొచ్చి పడ్డాం.

జెట్ లాగ్, ప్రయాణపు బడలిక తీరకుండానే అమ్మాయి-అల్లుడ్ని చూడాలన్న ఆత్రుత తో వాళ్ళింటికి బయలుదేరి వెళ్ళాం. కారు డ్రైవ్ వే లో ఆగడం చూసిన మా అల్లుడు మేము డోరు బెల్లు కొట్టకుండానే తలుపు తీసాడు. అతను తలుపు తీసీ తీయడంతోటే కుక్క "భౌ భౌ" మంటూ అరుస్తూ బంతిలాగా నా మీదకు ఎగరడం, నేను దానికి రెట్టింపు అరుపుతో బావురుమంటూ రోడ్డు మీదకు పరిగెత్తడం, క్షణంలో జరిగిపోయింది. ముందు నేను, నా వెనకాల కుక్క, అది ఎక్కడ తప్పిపోతుందో అని ఆదుర్దాతో దాని వెనకాల మా అమ్మాయి – అల్లుడు, ఏ కారు కింద పడి కాలో చెయ్యో విరగ్గొట్టుకుంటానేమో అని కంగారు పడుతూ ఆయాస పడుతూ మావారు ఇలా కుటుంబం అంతా రోడ్డున పడ్డాం! కుక్కలంటే నాకు విపరీతమైన భయం అని తెలుసుకున్న మా అల్లుడు దాన్ని పట్టుకుని వెంటనే కేజ్ లో పెట్టి అదే పనిగా సారీ చెప్పాడు. మా అమ్మాయి మాత్రం, " ఇంత పెద్ద దానివై వుండి అంత చిన్న కుక్క పిల్లకు భయపడతావా? అది షాంపూ చేసుకొని ఉదయం నుంచీ మీకోసం ఎదురు చూస్తోంది తెలుసా? చక్కగా అమ్మమ్మా – తాతకు హలో చెప్పడానికి వస్తే నువ్వు దాన్ని హడలు కొట్టడమే కాకుండా, నీ మూలకంగా అది వాళ్ళ డాడి చేత చివాట్లు తింది తెలుసా?" అంటూ ఇన్నాళ్ళుగా దానికి నా మీద వున్న కసంతా తీర్చుకుంది! మా అల్లుడు మాత్రం ఈ వయసులో కూడా ఇంత స్పీడుగా పరిగెత్తగల అత్తగార్ని చూసి ఆశ్చర్యపోయాడు! అతనికి తెలీదు, నేను స్కూల్ రన్నింగు రేసులో ఎప్పుడూ ఫస్టు వచ్చే దాన్నని!

చిన్నప్పటి నుంచి నాకు కుక్కలన్నా, సూది మందన్నా చచ్చేంత భయం. హఠాత్తుగా స్కూల్లో టీకాల వాళ్ళు ప్రత్యక్షమైనప్పుడు, సంక్రాంతి టైములో తెల్లవారుజామున ఆవు పేడ కోసం వెళ్ళే సమయంలో కుక్కలు నా వెంట పడినప్పుడు ఎవరూ ఊహించలేనంత స్పీడుగా పరిగెత్తి ఆపద నుంచి తప్పించుకోవటం నాకు బాగా అలవాటు! ఆ తర్వాత మేము మా




16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

అమ్మాయిని – అల్లుడ్ని మా ఇంటికి ఎన్నిసార్లు పిలిచినా ఏవో సాకులు చెప్పడం మొదలు పెట్టారు. గట్టిగా అడిగితే చివరకు మా అమ్మాయి అసలు విషయం బయట పెట్టింది.

“మేము రాక పోవడానికి నువ్వే కారణం. క్రితంసారి వచ్చినప్పుడు నీ వలన రాణిని బయట ఎండలో చెట్టుకు కట్టేయాల్సి వచ్చింది. ఆ తర్వాత ఒక్క దాన్నే గరాజ్ లో వుంచితే రాత్రంతా ఏడుస్తూనే వుంది. మేము సకుటుంబంగా మీ ఇంటికి రావాలంటే నువ్వు అర్జెంటుగా రిఫార్మ్ అవ్వాలి. ఏ పూజో, పునస్కారమో చేసి కుక్కలంటే భయం పోగొట్టుకో. ఆ తర్వాత ఆలోచిద్దాం“ అంటూ తెలుగు సీరియల్స్ లో ఆడవిలన్ లాగా మాట్లాడి ఫోన్ పెట్టేసింది! దీని వ్యవహారం చూస్తుంటే నన్నే ఇది వాకిట్లో నుంచో పెట్టేటట్టుందని ఇక లాభం లేదని How to get rid off your fears? How to be friendly with animals? లాంటి పుస్తకాలు చదివి, మావారి సాయంతో నెమ్మదిగా ఎలాగో అతికష్టం మీద భయం పోగొట్టుకున్నా. అక్కడితో నా బాధ్యత తీరిందని భ్రమ పడ్డా! కేవలం భయం తీరితే చాలదని, వాళ్ళ కుక్కని ఎలా పలకరించాలో, గ్రాండ్ పేరెంట్ గా ఎలా బిహేవ్ చెయ్యాలో, నా రెస్పాన్సిబిలిటీస్ ఏమిటో అన్నీ మొట్టికాయలు వేయించుకు మరీ నేర్చుకున్నాను.

మొదట్లో నేను మా అమ్మాయి అత్తవారి యోగ క్షేమాలు అడిగితే, “అందరూ ఎలా వున్నారని పేరు పేరునా అడుగుతున్నావు కానీ మా అమ్మాయి ఎలా వుందని అడగవేం?“ అని అక్షింతలు వేసింది! ఆ తర్వాత మాట్లాడినప్పుడు చేసిన తప్పు దిద్దుకుందామని “ హౌ ఈజ్ డాగ్? “ అని అడిగి మరో తప్పు చేశా. నాకు వున్నట్టే దానికీ గోత్రనామాలున్నాయని, సరిగా సంభోదించడం నేర్చుకోమని మా అమ్మాయి ఓ క్లాసు తీసుకుంది! క్రిస్మస్ కి ఇద్దరికీ మంచి గిఫ్ట్స్ పట్టికెళ్ళి, “మరి మా రాణి గిఫ్ట్ ఏది?“ అని అడిగించుకున్నాం.

ఒకసారి వాళ్ళింట్లో ఇద్దరం ఏదో వూసులాడుకుంటుంటే, వంటింట్లో వున్న మా అమ్మాయి వచ్చి, “అలా వూరికే కూర్చోకపోతే రాణితో కాసేపు ఆడచ్చు కదా?“ అంటూ కసిరింది! ఇదంతా జరిగిపోయిన కథ అనుకోండి! ఇప్పుడు మేము పర్ఫెక్ట్ గ్రాండ్ పేరెంట్స్!

మా అమ్మాయి గొంతు వినగానే మేము ముందు రాణి గురించే అడుగుతాం. మా అమ్మాయి కూడ అచ్చమైన తల్లి లాగే అది ఎంత అల్లరి చేస్తున్నదో, ఎంత తెలివి గలదో, మధ్య రాత్రిలో వాళ్ళ బెడ్ మీదకు ఎలా చేరుతుందో, బయటకు తీసికెళ్ళినప్పుడల్లా రాణికి ఎంత దిష్టి తగులుతుందో ఇంకా దాని అనారోగ్యం. . . . .అన్నీ ఏకరువు పెడుతుంది! రాణి వచ్చినప్పుడల్లా మా ఇల్లూ, అందరి గ్రాండ్ పేరెంట్స్ ఇల్లు లాగే సందడిగా వుంటుంది. అందరిలాగే మేమూ మా రాణి సోఫాలు ఎక్కి పాడుచేసినా, కార్పెట్ల మీద పరిగెత్తినా ఏమీ అనము, అనకూడదు కుడా. రాణి వస్తోందంటే మావారు చిన్నచిన్న వస్తువుల్నీ, విలువైన వస్తువుల్నీ తీసి దాచేస్తుంటారు! అందరు గ్రాండ్ పేరెంట్స్ చేస్తున్నట్లే మేమూ “రాణి” ని బేబీ సిట్ చేస్తుంటాము. మీ పిల్లలు రూల్స్ పెట్టినట్లే మాకూ బోలెడు రూల్స్ వున్నాయి. “ఇప్పుడే డిన్నరు ఇచ్చాం, ఇక దానికి ఏమీ పెట్టద్దు” అని ఆర్డరు ఇచ్చి వెళ్తారు. మేము అలాగే అని తల వూపుతాం. వాళ్ళు అటు వెళ్ళగానే అది తోక వూపుకుంటూ మాతో పాటు వేడివేడి ఇడ్లీ – సాంబారు, మసాలా దోసెలు, చపాతీ – కూర్మాలు లాగిస్తుంది! రాణి ఎలాగో చెప్పదు. అలాగే మేమూ చెప్పం. మీ ఇళ్లలో పిల్లలకావాల్సినవన్నీ వున్నట్లే, మా ఇంట్లో మా రాణికి కావాల్సినవన్నీ వున్నాయి. ఈ మధ్యనే డైమండ్స్ పొదిగిన కాలర్ మా బుజ్జి రాణి మెడలో వేస్తే, దాన్ని మేము అతి గారాబం చేసి పాడుచేస్తున్నామని అందరి పిల్లల్లాగానే మా పిల్లలు మమ్మల్ని కోప్పడ్డారు! రోజూ వాక్ కు వెళ్ళమంటే మొరాయించే మావారు రాణి వస్తే చాలు, దాన్ని తీసుకుని "షో అండ్ టెల్” కు బయలుదేరతారు. రాణి ఎటు తీసికెళ్తే (లాక్కెళ్ళితే) పాపం మావారు అటే వెళ్తారు.

ఇన్ని రోజులైనా మా ఫామిలీ ఫోటో ఒకటి మంచిది లేదని ఈ మధ్యనే గ్రాండ్ పేరెంట్స్ డే రోజున అందరం స్టూడియోకెళ్ళి తీయించుకున్నాం. తలుపు తీయగానే ఎదురుకుండా కనిపించే ఆ ఫోటో చూసిన ఎవరికైనా మాదెంత హ్యాపీ ఫ్యామిలీయో ఇట్టే తెలిసిపోతుంది! గ్రాండ్ పేరెంట్స్ అంటే వుట్టినే మనవలు – మనవరాళ్ళను చూస్తేనే సరిపోదని, వాళ్ళు పెంచుకునే పెంపుడు జంతువుల్ని కూడా ప్రేమించి, పెంచగల సమర్ధత కలిగివుండాలని చాటి చెప్పింది మేమేట!

ఇప్పుడు తెలిసిందా గ్రాండ్ పేరెంట్స్ అసోసియేషన్ లో మాకు ( నాకు ) అంత గుర్తింపు ఎందుకు వచ్చిందో ?!

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
**(908) 822-1181**

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

## అభి'మతం'

- అనుపమ గుళ్ళపల్లి

మండే ఎండ వల్లో, టెన్షన్ వల్లో కానీ , శ్రీకర్ కి వళ్ళంతా చెమటలు పోస్తున్నాయి. గంట నుండి అక్కడే నిలబడ్డా, జేబురుమాలు పిండి ఆరేసే స్టేజీకి వచ్చిందే కానీ, తను చేరాల్సిన స్టేజీకి తీసుకెళ్ళే బస్సు మాత్రం రాలేదు. బహుశా కొన్నాళ్ళు అలవాటయ్యాక దోమల మందులన్నీ దోమల మీద పనిచేయటం మానేసినట్లు, యమలోకంలో అమలు చేసే శిక్షలన్నీ పాపుల మీద పని చేయటం మానేస్తే, వాళ్ళందరినీ తీసుకొచ్చి హైదరాబాదులో సిటీబస్సు స్టాప్పుల్లో నుంచోపెట్టచ్చు. దెబ్బకి దారిలోకొస్తారు.

శ్రీకర్ కి చేతుల్లో ఉన్న ఫైలు బరువనిపిస్తోంది. గొంతులోనే కాక, వంట్లో ఎక్కడా తడి జాడ తెలియట్లేదు. ఇప్పటికే ఈ గంటలో మూడుసార్లు చెరుకురసం కొనుక్కుని తాగాడు. ఎక్కడి గాలి అక్కడ ఉంది. "దేవుడా! ఎందుకురా నాకీ అవస్థ?" అనుకున్నాడు. అసలీ అవస్థ దేవుడు కచ్చి కొద్దీ తెచ్చిపెట్టింది కాదు. తనకు తానుగా కొనితెచ్చుకున్నాడు. హాయిగా, లక్షణంగా నాన్న చేసుకోమన్న వ్యాపారం ఊళ్ళోనే చేసుకుని ఉంటే, ఈ బస్సులూ, ఇంటర్వ్యూలు, ఎర్రటి ఎండాకాలంలోనూ చొక్కా టకప్ చేసుకుని బెల్టు పెట్టుకుని, ఈ దుమ్ములో నుంచోవలసిన అవసరం...ఇవేమీ ఉండేవి కాదు. "నా కాళ్ళ మీద నేను నిలబడతాను" అంటూ బైల్దేరి వచ్చాడు ఇక్కడకి.అసలే ఉద్యోగాలు లేక ఫీలవుతుంటే, పుండు మీద కారం జల్లినట్లు తనకి కాకుండా తమ్ముడికి సంబంధాలు వచ్చేస్తు న్నాయి. బీటెక్ చేసే కుర్రాళ్ళు ఇంకా మీసాలు కూడా పూర్తిగా రాకముందే ఉద్యోగస్తులు అయిపోతున్నారు. తను MCA చేసి సంవత్సరం అయినా, ఎన్నో గుమ్మాలు దాటీ, దాటీ తన సర్టిఫికెట్ల ఫైలుకి తల పండిపోతోంది కానీ తన అదృష్టం మాత్రం పండట్లేదు.

ఇప్పుడు ఇంకో ఇంటర్వ్యూ. రూములో ఫ్రెండ్ చెప్పాడు. అతనికి బంధువులెవరో వెళ్ళమని చెప్పారనీ, తనకి వెళ్ళే 'మూడ్' లేదనీ, కావాలంటే వెళ్ళమంటూ ఎడ్రస్ ఇచ్చాడు. ఎక్కడో ఊరికి చివర. రెండు బస్సులు మారి వెళ్ళాలిట. ఇప్పుడు 'కోటి' లో రెండో బస్సు కోసం నుంచున్నాడు. ఆ ఇంటర్వ్యూ ఉన్న ఏరియాకి ఎప్పుడూ తను వెళ్ళలేదు సరికదా, పేరు కూడా వినలేదు. ముస్తఫాపేట్ అట. నాలుగోసారి తన గొంతు, మనసు చెరుకురసం బండిని చూపిస్తుండగా, ఆ బస్సు రానే వచ్చింది.కొన్నేళ్ళ తపస్సు ఫలించి దేవుడు ప్రత్యక్షమైనా ఇంత ఆనందం ఉంటుందో, లేదో! ఆ బస్సు 'హైదరాబాద్ బస్సుల ఆనవాయితీ' తప్పలేదు. మనుషులున్న చోట ఆగకుండా, 'చక్రం మన కాలుని ఎక్కడ తొక్కేస్తుందో' అనిపించేంత దగ్గర నుండి జర్రున పోయి, ఒక ఇరవై అడుగుల ముందర ఆగింది. శ్రీకర్ పరుగెత్తక్కర్లేకుండా, ఆ గుంపే తనని బస్సుడోరు దాకా తోసు కెళ్ళింది. ఎట్టకేలకు బస్సెక్కాడు. కూర్చునే చోటు దొరక్కపోయినా, మొత్తానికి ఎక్కానని సంతోషించాడు.

ఇప్పుడంటే తమ్ముడికి సంబంధాలు రావటం మొదలయ్యాయి కానీ, తనకి ముందే వచ్చాయి ఆఫర్లు. రెండేళ్ళ క్రితం మావయ్య సరోజని వెంటపెట్టుకుని వాళ్ళింటికొచ్చాడు. "బావా! ఇంకో ఏడాదిలో శ్రీకరానికీ చదువు పూర్తైపోతుంది. నాకా, సరోజ ఒక్కతే కూతురు. చిన్నప్పటి నుండి అనుకున్నదే కదా? ఆ మూడు ముళ్ళూ పడిపోతే మన కళ్ళ ముందే చిలకాగోరింకల్లా కాపురం చేసుకుంటారు పిల్లలు. మన వ్యాపారాలు రెండూ కలిపితే, ఇక వెనక్కి తిరిగి చూడక్కర్లేదు" అంటూ నాన్నతో చెప్పాడు. శ్రీకర్ కి రక్తం ఉడికిపోయింది. ఇప్పటికే వ్యాపారం విషయంలో నాన్న సెలవులకి వచ్చినప్పుడల్లా తనతో గొడవ పడుతుంటే, ఇప్పుడీయన తన కూతురితో పక్షిలా పెరటి చెట్టుకే కట్టేస్తానంటున్నాడు. తను వద్దు అనే లోపే నాన్న అందుకున్నాడు. "ఐన సంబంధం వద్దులే బావా! రేపొద్దున్న ఏమైనా తేడా వస్తే బాధ పడాలి. డాక్టర్లు చేయద్దంటున్నారు. అయినా శ్రీకరం పట్నం వెళ్లి ఉద్యోగం చేయాలిట" అంటూ సద్దిచెప్పి మావయ్యని పంపేశాడు.

"నాన్నది ఎంతమంచి మనసు? నేనే అర్థం చేసుకోలేదు" అనుకుంటుండగా అసలు విషయం తన తల్లితో చెప్పాడు తండ్రి. "మతం మార్చుకున్న వాళ్ళతో మనకి సంబంధం ఏమిటి? మీ అన్నయ్య ఏనాడైతే బొట్టు చెరిపి సిలువ తగిలించుకున్నాడో, ఆనాడే అన్నీ తెగిపోయాయి. రేపొద్దున్న నా ఇంటికొచ్చే కోడలు నూనెతో దీపం పెట్టి , పసుపుకుంకాలతో కళకళలాడాలి కానీ,



For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

కొవ్వొత్తి వెలిగించి ఖాళీ నోసటితో తిరక్కూడదు" అన్నాడు. ఏమైతేనేం, శ్రీకర్ కి గుండెలో భారం దిగింది ఆరోజు. మతం మాట ఎలా ఉన్నా, పెళ్లి గోల తప్పింది ప్రస్తుతానికి. "ముస్తఫాపేట్" అన్న కేక వినిపించి బస్సు దిగాడు.

ఆటోలో ఆ ఎడ్రస్సుకి చేరటానికి ఇంకొక పావుగంట పట్టింది. మూడింటికి ఇంటర్వ్యూ. ఇంకా అరగంట టైముంది. అక్కడ పెట్టి ఉన్న మంచినీళ్ళు గటగటా తాగేశాడు. తన పక్కన కుర్చుని తన లాగే ఎదురు చూస్తున్న క్యాండిడేటు వైపు చూశాడు. అతనొక ముస్లిం. షర్టు టకప్ చేసుకున్నాడు. టోపీ, గడ్డం ఉన్నాయి. ఒకసారి తన బావ చెప్పిన విషయం గుర్తొచ్చింది శ్రీకర్ కి. "మా ఆఫీసుకి ఒక్కరోజు కూడా గడ్డం గీయకుండా వెళ్ళకూడదు. వెళ్ళామా, అంతే "He is quite unprofessional" అంటూ మాట్లాడతారు. మా బాస్ ఒకరోజు నన్ను పిలిచి మరీ చెప్పారు ఈ విషయం. కానీ ముస్లిమ్స్ ఇంతింత గడ్డాలతో వచ్చినా ఏమీ అనరు. ఏమైనా అంటే కేసులూ, గొడవలూ అవుతాయని భయం" అని తన అక్కసుని వెళ్ళబోసుకున్నాడు బావ.

నిజంగా భయపడతారా అలాగ? ఒకసారి అలాంటిదే జరిగింది. తను హాస్టల్లో ఉన్న రోజుల్లో, దగ్గరలో ఉన్న క్రీస్తు మహా సభల సందర్భంగా తిరునాళ్ళలో లాగా జయంట్ వీలు లాంటి రైడ్సూ, పానీ పూరీ, జీడిపాకం లాంటి బళ్ళూ పెట్టారు. తన ఫ్రెండ్స్ తో కలిసి సరదాగా వెళ్ళాడు. వచ్చేసరికి ఆలస్యం అయ్యింది. ఎదురుగా ఒక కారు వచ్చి ఆగింది. భయపడ్డట్టుగానే అందులోంచి ప్రిన్సిపాల్ గారు దిగారు. సింహం లాంటి గొంతుతో "టైమెంతయ్యింది?" అని అడిగారు. ఎవరూ మాట్లాడలేదు. "ఎక్కడికెళ్ళి వస్తున్నారు?" అని అడిగారు. మళ్ళీ మౌనం. ఆయన మళ్ళీ గర్జించేసరికి ఒక కుర్రాడు గొంతు విప్పి చెప్పాడు "సువార్త సభలకి" అని. విచిత్రంగా ఆయన గొంతు వెంటనే మారిపోయింది. "మీ మతపరమైన భావాల్ని నేను కాదనను. కానీ టైముకి తిరిగి వచ్చేయాలి కదా?" అని నెమ్మదిగా అని, ఆయన కారెక్కి వెళ్ళిపోయారు.

ఆరోజు ఆయన ఎందుకు వదిలేశారా అని ఆలోచించలేదు. బ్రతికి బైట పడ్డామురా అని గంతులేశారు. మరి నిజానికి ఆ కుర్రాళ్ళలో ఒక్కరూ క్రిస్టియన్ కాదు, ఒక్కరూ అక్కడ ఉపన్యాసాలు వినే ఉద్దేశంతో వెళ్ళలేదు. ప్రిన్సిపాల్ గారూ క్రిస్టియన్ కాదు. ఆమాటకొస్తే హిందువులని చూసి జనం భయపడటమూ నేను చూశాను. వినాయక చవితి చందాల కోసం వచ్చిన గుంపులో పహిల్వాన్లను చూసి, పైకి తీసిన పది రూపాయల కాయితాన్ని మళ్ళీ లోపలకి పెట్టి, వంద కాయితాన్ని బిక్కుబిక్కుమంటూ హుండీలో వేశారు ఆమధ్య మా పక్కింటివాళ్ళు. నిజంగా సమాజంలో అన్ని మతాల వారూ, అన్ని మతాల వారినీ గౌరవిస్తున్నారా? ఒకరిని చూసి ఒకరు భయపడుతున్నారా? అసలు ఎందుకు ఇన్ని మతాలు? ఎందుకు వాటి మధ్య భయాలు?

ఆలోచిస్తుండగా ఇంటర్వ్యూ టైము అయ్యింది. శ్రీకర్ ఉద్యోగం ఎలాగైనా సంపాదించాలి అనే పట్టుదలతో ఉన్నాడు. ఇంక తను చదివిన చదువుతో సంబంధం లేని ఉద్యోగాలకి కూడా రెడీ అవుతున్నాడు. ఇది ఒక ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీ. జనానికి కంపెనీ పాలసీలు చెప్పి ఒప్పించాల్సిన ఉద్యోగం. సరే, ఫోనులో మాట్లాడటమే కదా? అని ఇంటర్వ్యూకి వచ్చాడు. తీరా అంతా అయ్యాక తెలిసింది. కచ్చితంగా చేతిలో, బండి, లైసెన్సు ఉంటేనే ఉద్యోగం ఇస్తారని. తన దగ్గర అవి రెడీగా లేవు. నిరాశగా బైటకి వచ్చాడు.

ఇక మళ్ళీ ఇంటి దారి పట్టాలి. వెనక్కి వెళ్ళే బస్సు ఈ రూటులో ఎక్కడ ఆగుతుందో తనకి తెలియదు. ఈ ఆఫీసులో వాళ్ళని అడిగితే ఎవ్వరం బస్సుల్లో రాము, మాకు తెలియదన్నారు. బయటకెళ్ళాడు. అంతా నిర్మానుష్యంగా ఉంది. రోడ్డు అవతల రెండు షాపులు, ఒక పెట్రోల్ బంకు ఉన్నాయి. పెట్రోల్ బంకు మూసేసి ఉంది. అక్కడున్న మందుల షాపులోకి వెళ్ళాడు. అక్కడ ఒక పెద్దాయన ఉన్నాడు. ఇక్కడ ఇంటర్వ్యూకి వచ్చానని, కోటి వెళ్లాలని చెప్పి, బస్సు ఎక్కడ ఎక్కాలని అడిగాడు. ఆయన "ఇప్పుడే ఒక బస్సు వెళ్ళిపోయింది. ఇంకొక గంట తరువాత బస్సు ఉంది. ఇక్కడ కూర్చో బాబూ" అన్నాడు. ఒకసారి వాచీ చూసుకుని, "థాంక్స్ అండీ" అన్నాడు శ్రీకర్.

ఒక ఐదు నిముషాలు పోయాక ఆ పెద్దాయన "ఒక పది నిముషాలు మాట్లాడచ్చా?" అన్నాడు శ్రీకర్ తో. సరేనంటే, లోపల ఒక గదిలోకి తీసుకెళ్ళాడు. ఒక టేబుల్, అటూ-ఇటూ రెండు కుర్చీలూ ఉన్నాయి అక్కడ. ఒక అర నిండా పుస్తకాలు ఉన్నాయి. "ఈయన బాగా చదువుకున్న మనిషిలా ఉన్నారు.

అందుకే అంత సంస్కారంగా మాట్లాడారు" అనుకున్నాడు. ఒక కాయితం, పెన్నూ తీసి టేబుల్ మీద పెట్టి, ఎవరో కస్టమర్ వస్తే ఇప్పుడే వస్తానంటూ బైటకి వెళ్లాడాయన. "ఉద్యోగం కోసం చూస్తున్నాను అని చెప్పాను కనుక ఈయన నాకు ఉద్యోగం ఇవ్వాలని అనుకోవటం లేదు కదా?" అనుకున్నాడు శ్రీకర్ మనసులో. అప్పుడే బుర్ర వేగంగా ఆలోచించేస్తోంది. "ఈయన ఇక్కడ ఉద్యోగం ఇస్తారా? ఇంకెక్కడైనా ఇప్పిస్తారా? ఇక్కడైతే మాత్రం ఇన్ని బస్సులు మారి రావటం కష్టం. అయినా ఆ రూము ఖాళీ చేసేసి ఇక్కడ దగ్గరలో రూము తీసుకోవచ్చులే. కానీ మందుల షాపులో పని అంటే నాన్న తిడతారేమో. అయినా పర్లేదులే. నా కాళ్ళ మీద నేను నిలబడాలి. అంతే." ఆలోచనల్లో ఉండగానే పెద్దాయన లోపలికొచ్చాడు.

కుర్చీ లాక్కుని కూర్చుని, తననీ కూర్చోమని, పెన్ను పట్టుకున్నాడు. తెల్లటి బట్టతల. తిన్నగా శ్రీకర్ కళ్ళలోకి చూశాడు. లోతైన కళ్ళు ఆయనవి. చాలా జ్ఞ్యానం ఉన్నాయన కళ్లులా ఉన్నాయి. ఎంత నిర్మలంగా ఉంది ఆయన ముఖం? ఇలాంటి మనుషులని చూస్తే చేతులెత్తి దణ్ణం పెట్టాలనిపిస్తుంది. పెన్ను తెరిచి కాయితం మీద పెట్టి, ఒక్కొక్క పదం పొడిపొడిగా, సూటిగా మాట్లాడటం మొదలుపెట్టారు. "నీ అభిప్రాయం ప్రకారం...నీ నడవడికని దృష్టిలో పెట్టుకుని...నీ వ్యక్తిగత అనుభవాలని బట్టి...నీకు ఏమనిపిస్తోంది? నువ్వు మరణానంతరం స్వర్గానికి వెళ్తావా, నరకానికి వెళ్తావా?" అని అడిగారు. శ్రీకర్ గుండె ఆగిపోయింది. ఏమిటీయన? ఉద్యోగం ఇస్తారనుకుంటే తన చావుని గురించి మాట్లాడుతున్నారు? ఇప్పుడు ఆ కళ్ళు చూస్తే భయమేసింది.

"ఈయన కొంపతీసి చేతబడి చేసే మనిషి కాదు కదా? అనవసరంగా ఈ షాపులోకి వచ్చాను. ఆ పక్క షాపులోకి వెళ్ళినా బాగుండేది" అనుకున్నాడు. ఒక్కసారి వెనక్కి తిరిగి చూశాడు. "పారిపోవటానికి కూడా లేకుండా లోపలకి వచ్చి చిక్కాను" అని డీలా పడ్డాడు. ఆయన జవాబు కోసం ఎదురుచూస్తున్నాడు కళ్ళలోకి చూస్తూ. "ఏ...ఏమోనండీ...నాకు మీరు అడిగింది అర్థం కాలేదు" అన్నాడు శ్రీకర్. "సరే ఇది విను" అంటూ తన పక్కన ఉన్న అరలోనుండి ఒక చిన్న పుస్తకం తీసాడు. ఒక్కొక్క పేజీ తిప్పి చూపిస్తూ వివరిస్తున్నాడు. అందులో ప్రతి పేజీకీ ఒకవైపు బొమ్మ, మరొక వైపు రెండుమూడు వాక్యాలూ ఉన్నాయి. ఆయన మాట్లాడిన ఇరవై నిముషాల సారాంశం...

"క్రీస్తు మనం చేసిన తప్పులకి తాను శిక్ష అనుభవించాడు. మనం ఇంకా రోజూ తప్పులు చేస్తున్నాం. మనం చేసే ఒక్కొక్క తప్పుకీ ఒక్కొక్కసారి ఆయన పట్ల ద్రోహం చేసినట్లే. మనం సాటి మనిషిని చంపినా, అబద్ధం చెప్పినా ఒకటే. తప్పు చిన్నది అయినా, పెద్దది అయినా తప్పు తప్పే. అలాగని మనం అబద్ధం చెప్పకుండా ఉండలేము. మనం మన కుటుంబంతో బాధ్యతగా, నమ్మకంగా ఉండాలి. ఎప్పటికీ అమ్మానాన్నలకి, భార్యకి ద్రోహం చేయకూడదు. మనల్ని సరైన దారిలో నడిపించమని దేవుణ్ణి ప్రార్థించాలి". ఇదంతా చెప్పాక "నువ్వు దేవుణ్ణి ప్రార్థిస్తావా?" అని అడిగాడు. ఇంకా ఇదంతా ఎందుకు చెప్తున్నాడో తెలియని అయోమయంలో ఉన్నాడు శ్రీకర్. ఏమీ మాట్లాడలేదు.

"నువ్వు దేవుడు ఉన్నాడని నమ్ముతావా?" అని అడిగాడు పెద్దాయన. "నమ్ముతాను. అందరు దేవుళ్ళూ ఒకటే అని నేను నమ్ముతాను" అన్నాడు శ్రీకర్. "నాకు మిగతా దేవుళ్ళ సంగతి తెలియదు. యేసు ప్రభువు మాత్రం మన అందరి కోసం బాధలు పడ్డాడు" అన్నాడు పెద్దాయన. అతనితో వాదించే ఓపిక శ్రీకర్ కి లేదు. "అవున"న్నాడు. "నాతో కలిసి ఇప్పుడు ప్రార్థన చేస్తావా?" అని అడిగాడు ఆయన. తను కుర్చీ నుండి లేచి కింద మోకాళ్ళ మీద కూర్చుని, శ్రీకర్ ని కూడా అలాగే కూర్చోపెట్టి, పది నిముషాల పాటు తను అన్న ప్రార్థన అంతా అనిపించాడు.

అంతా అయ్యాక ఆయనే ముందు వచ్చి తలుపు తీసి, శ్రీకర్ కి బస్టాండ్ ఎక్కడుందో చూపించి నీళ్ళ బాటిల్ ఇచ్చి మరీ పంపాడు. బస్సు ఎక్కి, ఇంటికి చేరి, అన్నం తిని, రాత్రి పడుకున్నాక కూడా తను ఈ సంఘటనని మర్చిపోలేకపోయాడు. అవే ఆలోచనలు. "ఆ పెద్దాయన చెడ్డమనిషి కాదు. నాకు నాలుగు మంచి మాటలు చెప్పాలని అలా చెప్పారు. కానీ నన్నే పిలిచి మరీ ఎందుకు చెప్పారు? ఆయన అందరికీ అలాగే చెప్తారా, లేక ఈరోజే ఎవరికైనా అలా చెప్పాలి అనుకున్నారా? లేకపోతే నిజంగా ఆయనకి అద్భుతమైన శక్తులు ఉండి, నన్ను చూడగానే "ఇతను చెడ్డవాడు , ఇతన్ని మార్చాలి" అనే నిర్ణయానికి వచ్చారా?" "నేను అంత చెడ్డవాడినా? అప్పుడప్పుడూ చిన్నచిన్న అబద్ధాలు చెప్పిన మాట నిజమే. కానీ అబద్ధమే

చెప్పని వాళ్ళు ఉంటారా ఎక్కడైనా? ఛ! ఈ పెద్దాయన నాకు నిద్ర పట్టనివ్వట్లేదు. అసలు ఇదంతా కాదు. అతనికి పిచ్చి అనుకుంటా. ఏవో కష్టాల్లో ఉండి పిచ్చివాడై ఇలా అందరికీ చెప్తున్నట్లున్నాడు. ఇలాంటి మాటలన్నీ వినేసి మతాలు మార్చేసుకుంటారు కాబోలు మావయ్య లాంటి వాళ్ళు" అనుకుంటూ ఎప్పటికో నిద్రపోయాడు. కలత నిద్రలో వచ్చిన కలలో కూడా ఆ పెద్దాయనా, ఆ ప్రార్థనా కనిపించాయి.

మర్నాడు పొద్దున్నే గుడికి వెళ్ళాడు. కాసేపు గుడిలో గడిపేసరికి మనసు కుదుటపడింది. అక్కడ ఒకాయన ఉపన్యాసం చెప్తున్నారు. ఒక్క అరగంట విన్నాక ఆశ్చర్యం అనిపించింది శ్రీకర్ కి. నిజానికి ఈ ఉపన్యాసానికీ, నిన్న ఆ పెద్దాయన చెప్పిన మాటలకీ పెద్ద తేడా ఏమీ లేదు. "తప్పులు చేయకూడదు. అందరినీ ప్రేమించాలి. మనవాళ్ళని, బైటవాళ్ళనీ..ఎవ్వరినీ బాధ పెట్టకూడదు. హింస పనికిరాదు. దైవాన్ని నమ్మాలి." ఇవన్నీ ఆయన కూడా చెప్పారు.

అవును మరి. రాముడి చరిత్ర అయినా, యేసు చరిత్ర అయినా, బుద్ధుడి చరిత్ర అయినా...ఎవరి కథ విన్నా తెలిసే నిజం ఒకటే...దేవుడి పట్ల భక్తిని పెంచుతూ మనిషికి మంచి మార్గం చూపించేదే మతం. ఏ మతగ్రంథం అయినా చెప్పేది ఒకటే. "ఆ దేవుడు గొప్ప, ఈ దేవుడు గొప్ప" అని మనిషి పిచ్చివాడై ఆలోచిస్తాడు తప్ప, దేవుళ్ళు ఎప్పుడూ పోటీ పెట్టుకోలేదుగా?

ఇక మత మార్పిడి...మనిషి జీవితంలో, ఆత్మవిశ్వాసంతో ముందుకి వెళ్ళవలసినప్పుడు, తనకి మనోబలాన్ని ఇచ్చే ఒక 'గొప్ప' శక్తిని నమ్మటం మామూలే. ఆ శక్తిని "దేవుడు"గా కొందరు నమ్మితే, "దేవుడే లేడు, మనిషే దేవుడు" అని మరికొందరు అనుకుంటారు. "దేవుడి"ని నమ్మేవారు వారికి ఎక్కువ బలాన్ని ఇవ్వగల దేవునికి చెందిన 'మతా'నికి మనసులో ప్రాధాన్యం ఇస్తారు. ఒక్కొక్కసారి వారికి వారి మీద నమ్మకం లోపించినప్పుడు, తను నమ్ముకున్న 'బలం' బలహీనం అయ్యింది అనుకుని, ఇంకొక రూపంలో ఆ 'బలా'న్ని వెతుక్కునే ప్రయత్నం చేస్తారు. కానీ ఏ దేవుడైనా తనంతట తానుగా ఏ మనిషికీ ధైర్యం చెప్పడు. మనిషి తనకి తను ముందుగా ధైర్యం చెప్పుకోవాలి. తమ పట్ల తమకు నమ్మకం ఉన్న మనుషులకి దేవుడు కూడా బలం ఇస్తాడు, ఏ రూపంలో ఉన్నా. ఇదంతా ఆలోచిస్తూ గుళ్ళో కూర్చున్న శ్రీకర్ కి నిజంగా ఏదో బలం వచ్చినట్లయింది. తన భవిష్యత్తు విషయంలో ఒక గట్టి నిర్ణయానికి వచ్చి, దేవుడికి దణ్ణం పెట్టుకుని, నూతనోత్సాహంతో గుడిమెట్లు దిగాడు.

This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

**Ravi S. Chennapragada, MD, FAAP**

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

## తెలుగు వెలుగు

**కామేశ్వరి భమిడిపాటి**

తెలుగు వెలుగు తేట  తేట
తీయదనాల తేనె లూరు తెలుగు
జిలి బిలి వెలుగుల కలకండ తీపి తెలుగు
పలుకు పలుకున మధువులూరు
ప్రతీ భావాన రసానుభూతుల మేళవింపు
పురాణాతిహాసాల పల్లవించిన మేటి తెలుగు,
ప్రతి రాష్ట్రం  కొక యాసతో  పలు యాసల భాషగా
వీనుల విందు సేయుపంచామృతం తెలుగు
'ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్' గా
కొనియాడబడిన  కమ్మనితెలుగు ||తెలుగు ||
హంపి తేజం శ్రీ కృష్ణ దేవరాయని పలుకుల
"దేశ భాషలందు తెలుగు లెస్స" గ
కులుకు లొలికిన కల్కి తురాయి, తెలుగు,
తిక్కన, నన్నయ్య, ఎర్రాప్రగడ, పోతన, శ్రీనాధుడు,
శ్రీ శ్రీ, సి. నారాయణ రెడ్డి, అన్నమయ్య,  త్యాగయ్య,
అల్లూరి, టంగుటూరి, మల్లమ్మ, రుద్రమ్మ బోలు
మహామహుల కన్నతల్లి మనతెలుగు
ఇతర భాషా వ్యామోహాన మాతృ భాషను మరచి
పర భాష లకై ప్రాకులాడక తెలుగు వెలుగుల ఇల
నలు మూలల ప్రసరింప జేయ
తెలుగుప్రజలకివే వినతులు ప్రణతులివె


**With Compliments from:**

Cosmic
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com

**Wholesale distributors of:**

***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***


## అపూర్వ కళాకారిణి – సూర్యకుమారి

**చల్లా సత్యవతి, Matawan, NJ**



1947 ఆగస్టు పదిహేనవ తేదీ మన భారత దేశ చరిత్రలో సువర్ణాక్ష రాలతో వ్రాయబడిన పర్వ దినం కదా! దాస్య శృంఖాలలో నున్న భరతమాత స్వేచ్ఛను పొందిన పండుగదినం. ఆ ముందు రోజు పధ్నాలుగో తేదీన మన దేశంలోని ప్రతి పట్టణం పల్లె అమితానందంతో నిండి పోయింది. వీధులన్నీ రంగు రంగుల దీపాలతో అలంకరింపబడ్డాయి. జనులు తండోపతండాలుగా జేరి పరస్పరం అభినందించుకున్నారు. కవులు స్వతంత్ర్య భారతికి స్వాగతాలు పలుకుతూ దేశభక్తి గీతాలు రచించారు. గాయకులు, గాయనీమణులు ఎలుగెత్తి దేశమాతను కీర్తిస్తూ ఎన్నో పాటలు పాడుకున్నారు. ఆ ప్రజా సంరంభంలో "**మాదీ స్వతంత్ర దేశం, మాదీ స్వతంత్ర జాతీ**", "**ఉదయమ్మాయను స్వేచ్ఛాభారత**", " **మ్రోయింపు నగారా**" అంటూ ప్రజలను ఉత్సేహాపరుస్తూ ఖంగుమనే గొంతుతో పాటలు

వినిపించాయి. ఆ గాయని ఎవరో కాదు "టంగుటూరి సూర్యకుమారి".

ఆ కళాసుందరిని, గాన కోకిలను ఈ రోజు మనం జ్ఞాపకం చేసుకొని నివాళులర్పిద్దాము. ఆమె అపురూపమైన దేశభక్తి గీతాలు, భావగీతాలు ఎన్నో గానం చేసారు.

"**పోరుబందరు కోమటింట పుట్టినాడోయ్**", "**ఓ మహాత్మా ఓ మహర్షీ**" అంటూ జాతిపిత గాంధీ మహాత్ముని కీర్తిస్తూ పాడేరు. శ్రీ గురజాడ అప్పారావుగారు రచించిన "**దేశమును ప్రేమించు మన్నా**", కృష్ణశాస్త్రిగారి భావగీతాలు, " **శతపత్ర సుందరీ, హే భారత జననీ, ఎత్తవోయ్ నీ జెండా**", శ్రీశ్రీ రచించిన గీతాలు ఎన్నో సూర్యకుమారి గొంతులో అమరత్వాన్ని పొందాయి. ఈ పాటలన్నీ ఆ తరం యువత ఎంతో ఆసక్తితో నేర్చుకుని పాడేవారు. ఆమె గానం చేసిన పాటలను సమీకరించి H.M.V. గ్రామఫోను కంపెనీ వారు "Golden Cover of Suryakumari" అనే పేరుతో వెలువ రించడం వలన నేడు మనం వినగల్గుతున్నాం. దేశభక్తికి, త్యాగశీలతకు ప్రసిద్ధిపొందిన టంగుటూరి వారి కుటుంబంలో జన్మించిన ఈమెకు సహజంగా ఆ సుగుణాలు లభించాయి. మంచి రూపలావణ్యం, కోకిల కంఠం భగవంతుడు ప్రసాదించాడు.

భారతదేశ విముక్తి పోరాటంలో ఎందరో మహనీయులు కష్టనష్టాలను అనుభవించారు. ఆ ఉద్యమంలో శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ప్రముఖులు. బారెట్లగా సంపాదించిన ధనం, తన శక్తి సామర్థ్యాలు అన్నీ దేశమాత విముక్తికై వినియోగించిన త్యాగశీలి. ఎన్నోసార్లు జైలు జీవితం గడిపారు. వారి దేశభక్తి, పట్టుదలలను ప్రశంసిస్తూ ప్రజలు ఆయనను "ఆంధ్రకేసరి" అని పిలిచేవారు. "స్వరాజ్య" అనే పత్రిక స్థాపించి అందులో అప్పటి రాజకీయాలను నిర్మోహమాటంగా విమర్శించేవారు. రాజకీయ ప్రముఖుల వ్యాసాలు అందులో ప్రచురింపబడేవి. ఆ ప్రకాశం పంతులుగారి తమ్ములు శ్రీ రాములుగారి కుమార్తె మన కళాసుందరి సూర్యకుమారి. ఈమె చదువులోను, ఇతర కళలలోనూ కూడా ఎంతో ఆసక్తి, ప్రావీణ్యత చూపేవారు. పది సంవత్సరాల వయసులోనే పెద తండ్రిగారితో సభలకు వెళ్లి ప్రార్ధనా గీతాలు పాడేవారు. సూర్యకుమారి చిన్న వయసులోనే ఆకాలంలో గుర్తింపు గల "Senior Cambridge" పరీక్షలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణులయ్యారు. ఆ పరీక్ష ఇప్పటి "Post graduation" తో సమానమని అంటారు.

సూర్యకుమారి స్ఫురద్రూపి. పసిమి చాయతో చక్కని అంగసౌష్టవంతో సామాన్య బాలికలకన్న కొంచెం పొడవుగా చాలా ఆకర్షణీయంగా వుండేవారు. ఒక ప్రసిద్ధ సంస్థ ఫండు రైజింగ్ కోసం నిర్వహించిన బ్యూటీ కంటెస్టులో ఈమె "Miss Madras" గా ఎన్నిక అయ్యారు. ఆ రోజుల్లో సినిమాలలో play back singing లేదు. సూర్యకుమారి అందం, కోకిల కంఠం గుర్తించి సినిమావారు ఆ రంగంలోకి ఆహ్వానించారు. సంప్రదాయ కుటుంబీకులైన ఆమె తల్లిదండ్రులు వెంటనే అనుమతించలేదు. కాని తర్వాత ఆమె కొన్ని సినిమాలలో నటించడం జరిగింది. పదమూడు సంవత్సరాల వయసులో "కృష్ణప్రేమ, రైతుబిడ్డ" లలో నటించారు. తర్వాత ఇరవై దాకా తెలుగు, తమిళం, హిందీ చిత్రాలలో ఆమె కనిపించారు. ఉత్తమ దర్శకులుయైన నాగయ్య గారి పోతన సినిమాలో ఈమె సరస్వతీదేవిగా కనిపించగా ఆమె అభిమానులు సాక్షాత్తూ సరస్వతి ప్రత్యక్షమైనంత ఆనందించారు.

కాని ఆమె సినిమాతారగా అంతగా ప్రతిష్ఠను పొందలేదు. మధురగాయనిగా అందరి హృదయాలలోను నిలిచిపోయారు. ఇండియన్ ఫిలిం డెలిగేషన్ కోసం భారతీయ నటులకు "హాలీవుడ్" సందర్శించే అవకాశం వచ్చినపుడు సూర్యకుమారి వ్యక్తిత్వం, చక్కటి ఇంగ్లీషు ఉచ్చారణ గుర్తించి ఆమెను తమ బృందంలో జేర్చుకున్నారు. అప్పటి ప్రముఖ తారాగణం "రాజకపూర్, నర్గీస్, బినారాయ్" మొదలైన వారితో ఆమెకు అమెరికా పర్యటించే అవకాశం లభించింది. హాలీవుడ్ లోని ముఖ్య కళాకారులను కలుసుకున్నారు. అంతే కాదు. అమెరికా ప్రెసిడెంట్, ఇతర ప్రపంచ ప్రముఖ వ్యక్తులతో పరిచయాలు లభించాయి.

సూర్యకుమారికి భారతీయ కళలయందేగాక పాశ్చాత్య సంగీతం, నాటకం వంటి కళలపై కూడా అభిరుచి వుండటం వలన, వాటిని కూడా అభ్యసించాలనే కోరికతో ఇంగ్లండు వెళ్లారు. వారి కళలను గురించి తెల్సుకోవడమేగాక, మన సంగీతం, నృత్యం, నాటకం బ్రిటిష్ వారికి పరిచయం కూడా చేసారు. వారి ఆసక్తిని గ్రహించి మన లలిత కళలను బోధించే స్కూలు స్థాపించడం విశేషం. ఈ విధంగా ఆమె భారతీయ సంస్కృతికి

రాయబారిగా రూపొందారు. క్రమంగా ఇంగ్లండు లోనే స్థిరపడ్డారు. ఏర్పాటు చేసి బ్రిటీషు వారి అభినందనలు పొందారు. B.B.C. లో రవీంద్రనాథ్ టాగూరు రచించిన "చిత్రాంగద" నాటికకు ఎంతో ప్రోత్సాహం లభించింది. అదేవిధంగా సూర్యకుమారి సాంస్కృతిక రాయబారిగా అమెరికా కూడా వెళ్లి నాట్యప్రదర్శనలు, నాటకాలు నిర్వహించి అక్కడ అపారమైన గౌరవం, కీర్తి సంపాదించారు. ఆమె ఆధ్వర్యంలో ప్రదర్శింపబడిన " The king of the dark chamber" అనే నాటకం న్యూయార్కులో కొన్ని నెలలు విజయవంతంగా చూపారుట! ప్రేక్షకుల కరతాళ ధ్వనులతో హాలు మారుమ్రోగిందట!

అక్కడి ముఖ్యపత్రికలు "భారతీయవనిత సూర్య" అపూర్వ లావణ్యాన్ని, కౌశలాన్ని గురించి ఎంతో గొప్పగా వ్రాసాయి. మన ప్రాచీన ప్రక్రియ "యోగా " ని గురించి విశదీకరించగా ఎంతోమంది బ్రిటిషు వారు అభ్యసించారు. 1972 లో హైదరాబాదులో మొదటి ప్రపంచ తెలుగు మహాసభ జరిగినపుడు ప్రార్ధనా గీతాన్ని గానం చేయడం కోసం సుర్యకుమారిని ఇంగ్లండు నుండి ప్రత్యేకంగా ఆహ్వానించారు.

ఆమె పాడిన "**మాతెలుగుతల్లికి మల్లెపూదండ**" అనే గీతం సభా సదులందర్నీ అలరించింది. ఆనాడు ఆమె అలంకరించిన మల్లెపూదండ తెలుగు తల్లి మెడలోను, తెలుగువారి హృదయాల్లోనూ పరిమళిస్తూనే వుంది. శ్రీ శంకరంబాడి సుందరాచారి విరచితమైన ఈ అపూర్వ గీతం సూర్యకుమారి గళసీమనుండి వెడలి చిరంజీవత్వాన్ని పొందింది. సూర్యకుమారి తన 49 ఏట బ్రిటిష్ పౌరుడు, ప్రముఖ చిత్రకారుడు యైన "ఎల్విన్ హెరాల్డ్" ని వివాహం చేసుకొని పన్నెండు సంవత్సరాలు ఒకరికోసం ఒకరు అన్నట్లుగా ఆదర్శ దంపతులుగా జీవించారు.

ఇద్దరు కళాకారుల అనుబంధాన్ని జనులంతా ఎంతో మెచ్చుకున్నారు. ఈ దంపతులు విదేశీయులను ఎంతో ఆదరించి, ఆతిధ్యం ఇచ్చి సంతోషపెట్టేవారు. ఇంగ్లాండు రాణి "ఎలిజబెత్" వీరిని గురించి తెలుసుకుని "బకింగ్ హమ్ పేలెస్" కు ఆహ్వానించి ఆతిధ్యం యిచ్చారు. 1985 లో హెరాల్డ్ మరణం సూర్యకుమారికి చాలా పెద్ద దెబ్బ. ఆమె, భర్తను మాత్రమే కాదు, ఒక ఆప్త మిత్రుణ్ణి, అన్ని రంగాలలోనూ అండగా నిలిచిన ప్రియ బాంధవుణ్ణి తాను శిక్షణ యిచ్చిన విద్యార్ధులచే నాటికలు, నాట్య ప్రదర్శనలు కోల్పోయారు. ఆత్మ స్థైర్యం గల ఆమె అంత పెద్ద కష్టాన్ని ఓర్చుకున్నారు. భర్తను స్మరించుకొని, హెరాల్డ్ వేసిన చిత్రాలను పలుచోట్ల ప్రదర్శింపజేసి, ప్రపంచానికి అతని గొప్పతనం తెలియజేశారు. భారతీయ కళలపై ఎనలేని అభిమానం గల ఆమె భర్త మరణానంతరం "రాయల్ ఫెస్టివల్ హాలు" లో తాను స్వయంగా నాట్య ప్రదర్శన యిచ్చి భర్త దివ్య స్మృతికి అంకితం చేసిన ఆదర్శవనిత. మానసికంగా ప్రశాంతిని పొందటానికి ఎక్కువగా 'భగవద్గీత' వంటి ఆధ్యాత్మ గ్రంధాలను ఎక్కువగా చదివేవారు. దీనజన సేవ చేసేవారు. పెద్ద వయసులో శక్తి తగ్గినా హాస్పిటల్స్ కి వెళ్లి రోగులను పరామర్శించి, పాటలు కూడా పాడి, వారిని సంతోషపెట్టేవారు, అట్టి ఉదారస్వభావురాలు, పరోపకారి అయిన సూర్యకుమారి 2005 లో 70 సంవసత్సరాలు జీవించి పరమపదించారు. అన్నీ దేశాలకు చెందిన ఆమె అభిమానులు అసంఖ్యాకంగా వచ్చి ఆమె చివరి యాత్రలో పాల్గొన్నారు. ఆమె తరచుగా గానం చేసే ప్రియమైన శ్లోకం " చిదానంద రూపో శివోహం " అనే మంత్రోచ్చారణతో ఆమెకు కన్నీటి విడ్కోలిచ్చారు. తన చివరి కోరిక ఈ విధంగా తెలిపారు "నా భౌతిక కాయంపై పూలకు ఖర్చు పెట్టకుండా ఆ ధనాన్ని పేదలకు వినియోగిస్తే నేను సంతోషిస్తాను". దీనులపై ఆమెకున్న అభిమానం ఎంత గొప్పదో తెలుస్తోంది.

సూర్యకుమారి సన్నిహితులు, అత్యంత ఆప్తులు అయిన శ్రీ గూటాల కృష్ణమూర్తిగారు ఆమె జీవిత చరిత్రను గ్రంధరూపంగా వెలువరించారు. ఇందులో ఎందరో ఆమె హితులు, స్నేహితులు తమతమ అభిప్రాయాలను, అనుబంధాలను వ్రాశారు. ఆమె బాల్యం, సినిమాలో ప్రవేశం, ఆమె గానం చేసిన గీతాలు, విదేశాలలో ఆమె నిర్వర్తించిన కార్యాలు ఇవన్నీ ఆ పుస్తకంలో చోటు చేసుకున్నాయి. శ్రీ కృష్ణమూర్తిగారు, ఒక ఉత్తమ కళాకారిణి బహుముఖ ప్రజ్ఞావంతురాలైన సూర్యకుమారి జీవిత విశేషాలను ప్రపంచానికి తెలియజేసి ఎంతో ఉపకారం చేశారు. ఈనాడు ఆమెను మనసారా తలుచుకొని శ్రద్ధాంజలి ఘటిద్దాం. ఓం తత్సత్ సర్వే జనాః సుఖినో భవంతు.

## సుబ్బిగాడి పెళ్లి

**- దివాకర్ పేరి, డేటన్, న్యూ జెర్సీ**

"నా పెళ్లి విషయం ఇంకోళ్ళు డిసైడ్ చేయ్యడమేమిటి. నాన్ సెన్స్! నేను పెద్దలు కుదిర్చిన పెళ్లి చేసుకోను." ఓ రోజు పొద్దేన్నే లేచి పాచినోటితో డిక్లైర్ చేసాడు సుబ్బారావు. "వీడి బొంద, వీడి మొహానికి సంబంధం కుదర్చడమే పెద్ద యజ్ఞం. వీడికి తోడు డేటింగు కూడాను." వెనక్కాల విసుక్కున్నారు బాచిగాడు, సూరిగాడు. మరి చెప్పకేం – మావాడు తొండం మినహా అచ్చు వినాయకుడిలా వుంటాడు. మూతి ఆంజనేయుడిదే. వినాయకుడికి, ఆంజనేయుడికి బట్టతల వుందోలేదో గాని మా సుబ్బివెధవకి ఆ అలంకారం కుడావుంది. ఇంజనిరింగ్ ఫస్ట్ ఇయర్లో వీడో అమ్మాయి వెనక్కాల పడ్డాడు. వీడేమన్నాడో కాని ఆ అమ్మాయి "సారీ అంకుల్ " అంటూ పారిపోయింది. అ దెబ్బతో మనవాడు అమ్మాయిలజోలికి వెళ్ళడం మానేసి స్టూడెంట్ పాలిటిక్స్ లో దిగిపోయాడు. అంటే మరేం లేదు – ఎలక్షన్లలో ఎవడో ఓ కాండిడేట్ వెనక్కాల తిరిగి, ఆనక తన్నులు తినడం అన్నమాట. యునివర్సిటి చరిత్రలో నాలుగేళ్ళ పాటు పోటీచేసిన అభ్యర్థులందరి చేతిలో తన్నులుతిన్న జాతకం మావాడిది. అలాంటి జాతకుడు ఇప్పుడు డేటింగు మీద పడితే ప్రళయం కాక మరింకేమిటి.

మేం త్రిమూర్తులం ముగ్గురం వాడి మనస్సు మార్చడా నికి ట్రై చేసాం. వాడి మరదలు (వీడి పోలికేలెండి. మేనత్త-మేన మామ పిల్లలు కదా) వీడి కోసమే పుట్టింది కాబట్టి తనకి అన్యాయం జరిగిపోతుందని సెంటిమెంట్ ప్లే చేసాం. వాళ్ళ మావ బొక్కలు విరగదంతాడని (ముఖ్యం గా మావి) భయపెట్టాం. అబ్బే పని జరగలేదు. సుబ్బిగాడు వాడి "స్వీట్ హార్ట్" ని వాడే వెతుక్కోడానికి డిసైడ్ అయిపోయాడు. ఏం చెయ్యలేక వాడి ఖర్మ కి వదిలేసాం.

పాపం మావాడు మాములుగా అందర్లాగే "ఫ్రైడే ఈవెనింగ్ ప్లాన్స్ ఏమిటి డియర్? ", "క్యాచ్ అ మూవీ టునైట్ హానీ?" లాంటి పికప్ లైన్లు ట్రై చేసాడు. కొంచం ముదిరి "మిస్ యునివర్స్ పోటీ ఇక్కడకాదే. దారి తప్పారా?" అనడవూ, ఇంకా ముదిరి "మీ హృదయం లోకి కొంచం డైరెక్షన్స్ చెపుతారా ప్లీజ్ " అంటూ రెచ్చిపోయాడు. అయితే ఆ ఆడోళ్ళ తాలూకు మొగోళ్ళు తన్నడానికి వస్తే బెదిరి లైన్ మార్చాడు. ఇదేవన్నా ఆంధ్రా యునివర్సిటి కేంపస్సా? అమ్మాయిలు "సారీ అంకుల్ " అంటూ తప్పుకోవ డానికి. ఎలిజబెత్, న్యూజెర్సీ. ఆరడుగుల మూడంగుళాల పొడుగు, నాలుగడుగుల అయిదంగుళాల వెడల్పు వుండే జనం. ఉతికి ఆరేస్తారు. వాళ్ళు తంతే మనకి తాతలు కనిపించడమే కాదు ... మనతో మాట్లాడతారు కుడా.

లాస్ట్ చాన్స్ లాగ ఒకమ్మాయిని ఫాలో అయ్యి వెళ్ళి సింగిల్స్ బార్లో దాని గర్ల్ ఫ్రెండ్ కి దొరికాడు. వాళ్ళిద్దరూ అదో టైపుట. బ్లూమ్ ఫీల్డ్ అవెన్యూలో నలుగురమ్మాయిలు తంతుంటే చూసి బాచిగాడు తీసుకొచ్చాడు. పన్లో పనిగా వీడిని కుడా తన్నినట్టున్నారు, రాగానే బాచిగాడు, సుబ్బిగాడి మీద విరుచు -కుపడ్డాడు. "మనం నల్లగా వున్నాం కదాని నల్లోళ్ళు మనకి పడతారనుక్కోడం భ్రమ. ఆ ఆడాళ్ళు చూసావా? వాళ్ళో నొక్కు నొక్కితే కిక్కురు మనకుండా చస్తావు. నలుగురు అమ్మాయిల్రా ... అమ్మాయిలు ... చెడుగుడాడేసారు. ఛ! వెధవాని. అలాంటి వాళ్ళని పెళ్లాడి తరవాత తేడా వస్తే పెళ్ళమే కాదు, అత్తగారు, మరదళ్ళు కూడా చించేస్తారు.. వుప్పాతక్క బుద్దులాని .. వుప్పాతక బుద్ధులు." సుబ్బిగాడికి ఏడుపే తరవాయి. ఎప్పుడు మాట్లాడని బుచ్చి వురఫ్ బాబాయ్ కలగచేసుకున్నాడు. బాచినీ పక్కకి తీసుకెళ్ళమని సూరిగాడి కి పురమాయించి, "ఒరేయ్ సుబ్బూ! ఇల్లారా. ఇంద ఇక్కడ కూర్చుని ఈ సిగరెట్టు కాల్చుకో." అని సుబ్బిని సవరదీసాడు. మరేం చెప్పడం మర్చిపోయాను మా సుబ్బి గాడిదకి ఈ సిగరెట్టు కళ కూడా వుందండోయ్. ఓ రెండు కాష్టాలు తగలేసి కొంచం స్తిమితపడ్డాక వాడికి హితబోధ చేసాడు. "నాన్నా! 'గావస్య గోభిః – తురగాస్తురంగైః' అన్నార్రా మన పెద్దవాళ్ళు. అంటే మనం మనవాళ్ళ వెనక్కాలే పడాలి. నీకు అమెరికా పిల్లల్ని డేటింగు చేసి పెళ్ళాడే పిచ్చేవిట్రా. నీ ప్రాణాలకే కాదు మాప్రాణాల మీదికి కూడా తెచ్చేట్టున్నావ్. అయినా ఇక్కడ ఎవర్నో చూసుకున్నావే అనుక్కో .. ఆ పిల్లని కనీసం మీ బామ్మేనా ఒప్పుకోవాలి కదా. ఆలోచించు. ఇక్కడ కూడా

THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**




**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

మనవాళ్ళకేమైనా తక్కువా. ఎందుకైనా మంచిది. ముందు ఫోన్లో పరిచయం చేసుకో. పక్కింటి పిల్ల సినిమాలో చూడలా. అల్లా అన్నమాట ..” అంటూ మొత్తానికి మా సుబ్బిగాణ్ణి బుట్టలో పడేసి క్షేత్ర స్థాయి ప్రాక్టికల్స్ నుంచి తప్పించాడు. ఎటు పోయి ఎటు వచ్చినా తన్నులు తగలవు కదాని మేం అందరం ఊపేరి పీల్చుకున్నాం. మళ్ళీ ఫోన్నెంబరంటూ అమ్మాయిల వెనక్కాల తిరిగి మా పీకల మీదకి తేకుండా ఓ అరడజను మాట్రిమోనియల్ సైట్లలో రిజిస్టర్ చేసిపారేసి అమ్మయ్య అనుకున్నాం ... కాని అప్పుడే మొదలయింది అసలు కథ.

ఓ అరడజను తిరిగి రాని కాల్స్ చేసాక ఓ అమ్మాయి హాలో అంది. ఈ పిల్ల పెద్ద ముదురులా వుంది. మామూలుగా పేర్లు ఊర్లూ అడుక్కోడాలు అయ్యాక . “నీ జీతం ఎంత ?హండ్రడ్ కే ప్లస్సా?” అనడిగింది. హటాత్తుగా అడిగితే హండ్రడ్ కే లో ఎన్ని సున్నాలుంటాయో చెప్పలేడు మా వెర్రి గున్న. తత్తరపడి “ప్లస్ దాకా ఓకే ... హండ్రడ్ కే ట్రై చేస్తున్నా” అని గొణిగాడు. ఆ అమ్మాయి ఫోను పెట్టిన చప్పుడు పక్క గదిలో మాకు వినిపించింది. ఇంకో అమ్మాయి “నీకు ఇష్టమయిన ఫుడ్డే విట” ని అడగడం పాపం– నిగనిగలాడే వంకాయల్ని ఘుమఘుమ లాడే కొత్తిమెర తో కూర ఎల్లా చెయ్యొచ్చో దగ్గర మొదలు పెట్టి . బంగాళాదుంప బంగారు కణికల్లా ఎల్లా వేయించాలో, మావిడి కాయ పప్పు వండినప్పుడు వెల్లుల్లి తాలింపు ఎందుకు వెయ్యాలో వివరించి వుల్లి పాయల సాంబారు దగ్గరికి వచ్చేసరికి మా తిండిపోతు వెధవకి ఇవ్వన్నీ వండి వడ్డించాలనిలని భయపడిందో, ఈ సాపాటు సోమన్న ఆకారం ఊహించుకుని మూర్చపోయిందో కాని, లైన్ కట్టయింది. మళ్ళీ ఆపిల్ల పత్తాలేదు. తరవాత భామ “నువ్వు రోజూ ఎక్సర్సైజు చేస్తావా” అని అడిగితే పక్కమిదనుంచి లేవడమే సిటప్, బాత్రూం కి వెళ్ళడం వాకింగ్ అనుకునే మా మొద్దావతారం – “ఆ మరే టూహవర్స్ డైలీ రెగ్యులర్ ... బాడీ బిల్డింగ్ ..” అంటూ బిల్డప్ ఇచ్చాడు. ఆ సితార సిగ్గు పడుతూ “సిక్స్ పాకా?” అనడిగింది. మా అడ్డగాడిద అదురు బెదురూ లేకుండా “అబ్బే! వోన్లి వన్ .. సింగిల్ ఫామిలీ పాక్” అని బొజ్జ నిమురుకుంటూ చెప్పాడు. ఆ పిల్లా సంత కెళ్ళింది. ఉంకో అమ్మాయైతే స్టార్టింగే “పోడుగెంత? సిక్స్ ఫీటా?” అని ఓ టార్గెట్ ఇచ్చేసింది. సుబ్బిగాడి బల్బువెలిగి ‘అశ్వత్థామ హతః కుంజరః’




టైపులో "సిక్స్ ఫీట్ కొంచెం తక్కువ" అన్నాడు. కాని మా ధర్మరాజు కుంజరం చచ్చి – ఆ పిల్ల "ఎంత తక్కువ" అంటూ ఆడిటింగ్ మొదలు పెట్టింది. దాంతో వీడు మింగలేక కక్కలేక "పదమూడించీలు" అని నిజం చెప్పక తప్పలేదు. అంతే ఆపిల్లా మళ్ళీ చప్పుడు చెయ్యలేదు. ఇల్లా "లైఫ్ ఇన్సురెన్స్ ఎంత?","షూ సైజు అంత వైడ్ ఎందుకు?","ఫామిలి పెన్షన్ ప్లాన్" వుందా?" "గ్రీన్ కార్డ్ ఎప్పుడొస్తుందీ?" ఇల్లాంటి ప్రశ్నలతో మావాడి అడ్డబుర్ర ఇంకా అడ్డం తిరిగిపోయింది. ఇంక వాడితో పాటు మేం కూడా తెల్ల జండా ఎత్తేసే టైము లో ఓ మెరుపు మెరిసింది. ఆ ఫోన్ కాల్ అయ్యాక మా వాడు ముసిముసి నవ్వులు రువ్వుతూ సిగ్గు పడ్డం మొదలెట్టేడు. మే అందరం సంబరం గా వాడి చుట్టూ మూగి ప్రశ్నల వర్షం కురిపించాం. "పిల్ల పేరేమిట్రా ?" అంటే ఏదో టింగ్ మింగ్ అన్నాడు. "చైనా పిల్లేమిట్రా ? వెధవాని. మీ బామ్మ నీ పెళ్ళాం చేత శ్రావణమాసం నోములు చేయిద్దామనుకుంటోంది. ఇల్లా చైనా పిల్లని జపాన్ బొమ్మని చేసుకుంటే నీతోపాటు మాక్కూడా దినవారాలు పెట్టిస్తుంది. ఇదేంట్రా బాబూ", అని బుచ్చి గాడు లబలబలాడాడు. "ఏం చేస్తోందిట్రా ఈ దేశం లో? డాక్టరే విటీ కొంపదీసి " అన్న సూరిగాడి ప్రశ్నకి " ఎలిమెంటరీ స్కూల్లో ప్రొఫెసరు." అన్నాడు తలా తోకా లేకుండా. అసలేం జరిగిందో తెలీక టెన్షన్ మీదున్న బాచిగాడు తాడి ఎత్తున లేచాడు. "ఎలిమెంటరీ స్కూల్లో ప్రొఫెసరు ఏమిట్రా? ఎలిమెంటరీ స్కూల్లో ప్రొఫెసరు. మెదడేమన్నా సంత కెళ్ళిందా? పేరడిగితే టింగు మింగుమన్నా - వ్? ఏం చేస్తోందని అడిగితే ఎలిమెంటరీ స్కూల్లో ప్రొఫెసరంటావ్. చంపేస్తానోరే" అని వీరంగం ఆడేసాడు. వీళ్ళని విడదీసి. సుబ్బిగాడిని మనలోకంలోకి తెచ్చి మెల్లిగా కూపీ లాగాం. పిల్ల పేరు టంగుటూరి రంగమణి. ఇండియా నుంచి ఏదో ట్రాన్స్ ఫర్ వీసామీద ఇక్కడికి వచ్చి ఎలిమెంటరీ స్కూల్లో కిండర్ గార్టెన్ టీచరు గా పనిచేస్తోంది. సాఫ్ట్ వేర్ గాళ్ళకి , డాక్టర్స్ కే కొరత అనుకుంటే ఈ దిక్కుమాలిన దేశంలో ఎలిమెంటరీ స్కూల్లో టీచర్ల కి కూడా కొరత చచ్చిందన్న మాట. ఇంతకీ పిల్ల రంగూన్ లో పుట్టి, అస్సాం లో పెరిగింది. ఇక్కడ ఎవరన్నా హెచ్ వన్ గాళ్ళని కాని దొరికితే ఏకంగా సిటిజెన్ని గాని పెళ్ళాడదావని ఐడియా లో వుంది. ఇదీ బాగానేవుందనుకున్నాం. పిల్ల తెలుగు దేశంలో పెరగలేదు కాబట్టి చచ్చు తెలుగు సినిమాలు చూసి బుర్ర పాడుచేసుకునుండదు. గిరి పుత్రులు అస్సాం లో మనకి మల్లేసే కుదిమట్టం గా వుంటారు కాబట్టి – పొడుగు సమస్య వుండక పోవచ్చు. ఎలిమెంటరీ స్కూల్లో కిండర్ గార్టెన్ టీచరుగా పనిచేస్తోంది కాబట్టి హండ్రడ్ కే గోల వుండకపోవచ్చు. ఒర్నాయనోయ్! సుబ్బిగాడికి అన్నికలిసోచ్చేస్తున్నాయని మురిసి పోయాం.

బుచ్చిగాడి సారధ్యం లో బాచిగాడు, సూరిగాడు అర్జంటుగా ఏక్షన్ ప్లాన్ డిసైడ్ చేసారు. బుచ్చిగాడి తో పనిచేసే ఆవిడ మొగుడికి తెలిసినవాళ్ళ ద్వారా సుబ్బిగాడికో విగ్గు సమకూర్చడం, కొత్త సూటు, షూసు. వాడు సుక్కురారం డేటుకి వాడి డబ్బా కారులో కాకుండా బుచ్చిగాడి కొత్త టయోటా లో వెళ్ళడానికి నిర్ణయం. కొత్తదంటే మరేంలేదు ఓ రెండు వందల వేల మైళ్ళు మాత్రం తిరిగిన సెకండ్ హాండన్న మాట. కాని బుచ్చిగాడు దాన్ని రోజుకి నాలుగు సార్లు తుడిచి , వాక్స్ పోలిష్ చెయ్యడంతో కారే కాదు దానిమీదున్న సవాలక్ష సొట్టలు కూడా తళతళా మెరుస్తుంటాయి. ఇంప్లిమెంటేషన్ దగ్గర కొన్ని సమస్యలోచ్చాయి. మా వాడు మరీ ఖర్వాటుడు కావడంతో విగ్గు క్లిప్ చెయ్యడానికి బుర్ర మీద జుట్టు దొరక్క పెద్ద పెద్ద పిన్నులు పెట్టాల్సొచ్చింది. సూటు మాత్రం పొట్ట దగ్గర సరిపోతే అది లాంగ్ కోటులా మోకాళ్ళ దాకా వచ్చేది. నడుం దాకా వచ్చిన కోటు పొట్ట చుట్టూ తిరగక చంకల దగ్గర ఇరుకయి చేతులు నెత్తిమీద పెట్టుకోవాల్సివచ్చేది. పాంట్ అయితే మరీ దారుణం. వాడి నడుము కొలత సరి పోయిన పాంట్ వాడి పొడుగు సైజ్ కి అంటే సరిగ్గా సగానికి కట్ చేయించాక - బొజ్జ దేవర బొందులాగు కట్టుకున్నట్లయింది.

అయ్యా! అన్ని సరిచేసాక అదివేసుకుని మావాడు అచ్చం సూటేసుకున్న ఏనుగుగున్నలా తయారయ్యాడు. ఎవరికోసం ఆగకుండా సుక్కురారం కాస్తా గున గునమంటూ వచ్చేసింది. సాయంత్రం ఏడింటికి పిల్లని పికప్ చేసుకోవాలంటే మా సుబ్బిగాడు మజ్జాన్నం మూడింటికే రడీ అయ్యికూర్చున్నాడు. అయిదయ్యేసరికి మా బుజ్జి గున్నని, ఓ పది ఫ్యునరల్స్ కీ సరిపడే పుష్ప గుచ్చాలతో కారెక్కించి అమ్మయ్య అనుకున్నాం.

సూరిగాడు, బాచిగాడు వాళ్ళు పడ్డ శ్రమకి తగట్టుగా పార్టీ చేసుకోడం మొదలెట్టారు. వాళ్ళు మూడో గుండ్రం లో వుండగానే గోడ క్కోట్టిన బంతిలా మా సుబ్బయ్య తిరిగోచ్చేసాడు. కాని కొత్త బాటా షూలా వెళ్లినవాడు కుక్క కరిచిన పాత చెప్పులా వచ్చాడు. వాడి మొఖం చూస్తేనే సగం కధ అర్ధమయింది. బయట బాగా గాలి వుంది కాబోలు మా వాడి విగ్గు వెనక్కి లేచిపోయింది. తెల్లటి విగ్గుపాడ్ రెండు పక్కలా లేచినిలబడ్డ పిన్నులతో వాడి తల తెరిచివున్న రాక్షసుడి నోరులా వుంది. ఎర్రగా బుర్ర గా వుండాలని మొహానికి మొత్తిన రోజ్ పౌడర్ , ఫౌండేషన్ క్రీం కలసి పోయి చెమటకి చొక్కా కాలర్ మీదకి కారిపోయి మర్డర్ చేసి పారిపోయినవాడిలా వున్నాడు. ముక్కుతూ మూలుగుతూ సుబ్బిగాడు చెప్పిన కధనం ప్రకారం వీడు ఆ పిల్ల ఇంటి ముందు కార్ పార్క్ చేసి రెండు చెతుల్లొనూ పూల బొకేలు మోసుకుంటూ అపార్ట్ మెంట్ తలుపు తట్టేడుట. ఆ పిల్ల తలుపు తీసి, మా వాడు గుమ్మం లో కాలు పెట్టేలోగానే ... వీడి మొహం చూసి ఖంగారు పడి కెవ్వుమని ఓ కేక పెట్టి ... మా వాడి మొహమ్మీదే ధడ్డాల్ని తలుపు వేసేసుకుందిట. మా పెళ్లి కొడుకు కాళ్ళీడ్చుకుంటూ , ఏడ్చుకుంటూ ఇంటికోచ్చేసాడు. పాపం మా సుబ్బిగాడ్ని మనిషించేసేసరికి ఓ అరడజను బీర్లు, రెండు సిగరెట్టు పాకెట్లు, ఓ నాలుగ్గంటలు ఖర్చయ్యాయి. వాణ్ని నిద్రపుచ్చేసరికి మా తాతలు దిగొచ్చారు. అర్ధరాత్రి వేళ రాత్రి ... పడుక్కున్నవాడు కాస్తా దుప్పట్లోంచి తల బయట పెట్టి “మన దేశీలంతా ఇంతేరా. సరైన పెర్స్పెక్టివ్ వుండదు. ఒరేయ్ పేరీ .., నువ్వు తెలుగు ఇటాలియన్ అఫ్ ది ఈస్ట్ అంటావు కదా – అయితే ఇటాలియన్స్ తెలుగు అఫ్ వెస్ట్ అనే కదా. చూస్తా ... అట్నుంచి నరుకోస్తా ” అంటూ ఏదో ప్రేలాపన పేలి గుర్రుపెట్టడం మొదలెట్టాడు. ముందు మాకెవరికీ ఏం అర్ధం కాలేదు. ఒక్క క్షణం లో బల్బు వెలిగి మేం నలుగురం ఒకేసారి - “ఈ దున్నపోతు వెధవ రేపట్నుంచి ఇటాలియన్ అమ్మాయిల వెనక పడతాడులా వుంది. ఒర్నాయనోయ్! మాఫియా గేంగుల్ని కొంప మీదికి తెస్తాడ్రా బాబోయ్!! చచ్చాం రోయ్ దేవుడోయ్” అంటూ చేతులు నెత్తిన వేసుకున్నాం. (భంశు)

"మీ ఆవిడా, మీ అమ్మా సూర్యాకాంతం, ఛాయాదేవిల్లా రోజూ పోట్లాడుకుంటునప్పుడు నువ్వే పక్క నిలిచుంటావు?" సుధాకర్‌ను అడిగాడు కరుణాకర్. "గోడపక్క" చెప్పాడు సుధాకర్.

**భయం**

"నాకూ, మా ఆవిడకు ఏమైనా గొడవయితే నేను వెంటనే మా ఇంట్లో బావిని చెక్కతో మూసి ఉంచుతాను" "ఏం.... మీ ఆవిడ అలిగి నూతిలో దూకి ఆత్మహత్య చేసుకుంటుందని భయమా?" "కాదు..... నన్ను తోసేస్తుందని."

## భేకోపనిషత్ -సంకలనం

- కామేశ్వర పావనరాం

హైక్లాస్ షాపింగు మాల్స్ లలో చొప్పడడం నాకంతగా రుచించదు. "ఏమీ కొనక్కర్లేదు, చూడ్డానికేమ"ని రావుగారు బ్లూమింగ్ డేల్ మాల్ కి రమ్మని తీసికెళ్ళారు. ఆ మాల్ చాగిలి మయసభలాగ నిలువెల్లా ధగధగ లాడ్తోంది. ప్రతి విభాగానికీ ముఖుమిట్లు కొలిపే గాజు తలుపులు, 'టీ' రమా ముంగిలిలో 'ఉచితంగా టీ' అనే ప్రకటనని చూసి లోపలికి వెళ్ళాం. ఖరీదైన మాల్స్ లో ఫ్రీగా ఇచ్చేవి కూడా ప్రశస్తంగా ఉంటాయి! లోపల అద్దాల బీరువాల్లో ఎన్నో అలంకరణలు. అందులో ఒక ప్రత్యేకస్థలంలో రంగుల్లో పేద్ద కప్ప బొమ్మ నిగనిగలాడ్తూ అమర్చబడి ఉంది. దానిక్రింద పెద్ద అక్షరాలతో "Sign of Reincarnation" అని ఉంది. 'పునర్జన్మ కి ప్రతీక' ట! "**ఆశ్చర్య వత్ పశ్యతి**" అని గీతచార్యుడు. ఎన్నో రోజులు ఈ దృశ్యం నన్ను వెంటాడింది! వర్షాకాలం రాగానే పల్లెలలో కప్పల బెకబెకలు వింటూ ఉంటాం. ఈ మాండూక్య రొద ఎందరో కవుల్ని మభ్యపెట్టింది. ఎఱ్ఱన గారు ఉన్న యించిన అరణ్యపర్వ శేషభాగంలో ప్రారంభాన 'ప్రకట క్రీడా కళా గర్వ గర్జిత మండూక కళంకితాంబు..' అంటూ కప్పల రొదని మత్తేభం లో వడపోశారు. వర్షాకాలం కప్పల ఋతుకాలం. ఉత్సాహంతో బెకబెక లాడుతూ ఉంటై. ఐతే ఎండాకాలంలో ఈ కప్పలు ఏ మయినట్టు? దీనికి సమాధానం అనుశాసనిక పర్వం తృతీయాశ్వాసంలో ఉంది. మఱి భారతం అనగా అంతటిది.

**"...దీన లేకుండు చొప్పు**

**దక్కొకండును లేదు"** చూడండి.

సీ. ఆతనియున్నెడ యారసికొనిచను నప్పు డాతండు నిద్రాతిశయము

నూని ప్రచ్ఛన్నుఁడై యుండుట వారలు కానక యున్నంతఁగప్ప యొకటి యగ్నిపాతాళంబునందున్కియెఱిఁగింపనప్పవకుఁడు డాఁగి పిప్పలమున

కేగెడు నెడ శాపమిచ్చి జిహ్వాస్ఫూర్తి లేక రసాలివిపేక మెడలి

తే. యుండెడును కప్పలని బొక్క లెండ నెండి

చచ్చియును నీరు వచ్చినఁ జావుబొంకు

చేసి యెలుఁగులు చెఁలగఁగ జెలఁగ వరము

వారు కప్పల కిచ్చి రవార్యతేజ.

వ. ఇవ్విధంబున విబుధులు మునులు నమ్మండూకంబు మఱుకువయుడిపి మఱియును. 'అగ్ని దేవుడు ' ఉన్న చోటికి వారు వెదుక్కొంటూవచ్చారు. అప్పుడతడు నిద్ర ముంచుకొని రాగా ఎవ్వరికీ కనపడకుండా ఉండటం వలన వారికి కంపడలేదు. ఒక కప్ప అగ్నిదేవుడు పాతాళంలో ఉన్న సంగతిని వారికి తెలియజేసింది.

అగ్నిదేవుడు గుట్టుగా రావిచెట్టు దగ్గరకు పోతూ 'కప్పలకు నాలిక కదలిక ఉండదు. రుచులు తెలియ రావు' అని శాపమిచ్చాడు. దేవతలు, మునులు 'కప్పలు బొరియలలో ఎండలకు ఎండి చచ్చినా నీరు రాగానే చావును అబద్ధం చేసి బెకబెక చప్పుళ్ళతో విజృంభిస్తాయి' అని వరమిచ్చారు[సూచిక: 1]. (వ్యాఖ్యాత శలాక రఘునాధశర్మగారు).

అగ్ని శపిస్తే సురులు వరమిచ్చి కప్పల్ని పునర్జీవుల్ని చేశారు. ఈ శాపాలు, వరాలూ - రజోతమోగుణాలూ - భౌ, స్వర్గ, పాతాళాలు పురాణేతిహాసాల్లో పెనవేసుకొని గోచరిస్తూ ఉంటాయి. 'అభూతకల్పన' లని కొట్టి పారేస్తే కావ్యకధా సౌందర్యానికి దూరమవుతాం. 'వీటిని స్వభావాన్వేషణకు కీలకాలుగా, కథా చాలకాలుగా పరిగణించాల్సి ఉంటుంది. ఆ పరిధిలో విశ్లేషించాలి.' అంటారు ఆచార్య శ్రీరామబ్రహ్మంగారు! [సూచిక: 2].

శాప, తాపాల మాట ఎల్లాగున్నా- మనకవితా పల్వలభూముల్లోనే, చైనీయుల అమల, నివాత 'టీ' ఆరామాల్లో కూడా ఈ వరుణదంతావళులు (కప్పలు) ప్రత్యక్షమౌతూ ఉంటై - అన్న విభూతి నైగనిగ్యం!

మఱొక ముచ్చట. 'జపా'నీయుల ఆత్మీయతకు దీపావళులైన 'హైకూ 'లకు శ్రీకారం చుట్టిన భేకాకార తొలి(దళం) దీపం. ఆ కథా, కమామీషూ క్రమం బెట్టిదనిన...

అభినవాంధ్ర కవిత్వోద్యానవనంలో నూతనంగా వీస్తూన్న మరీచికలు 'నానీ' లు. వీటిని నావీ, నీవీ పెరసి 'మనవి 'అని విశ్లేషించారు ఆచార్య గోపీగారు. వీరి నానీలు ఐదువందలకు పైగా


Stephen R. Shapiro, MD
Lawrence S. Kluger, MD
Jeffrey S. Unger, MD
Surya P. Irakam MD
FACP, FACG
Robert S. Wiesen, MD
Gastromed
Healthcare, P.A.
Excellence in Gastroenterology
PREVENTION & TREATMENT OF
DIGESTIVE DISEASES:
• Abdominal Pain Evaluation
• Acid Reflux & Ulcer Treatment
• Liver Disease Treatment & Evaluating
• Colon Cancer Screening
• Gastrointestinal Bleeding Management
• Hemorrhoid & Fissure Treatment
• Irritable Bowel Syndrome
• Ulcerative Colitis & Crohn's Disease
• Gallstones & Gall Bladder Disease
• Pancreatic Diseases
www.gastromedhealthcare.com
Gastromed@aol.com
286 East Main Street, Somerville, NJ
(908) 231-1999
515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420
203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639
1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810

రెండు సంపుటాల్లో వచ్చాయట. ఇవి 20-25 అక్షరాల విస్తీర్ణంగల చట్రం లో బిగింపబడిన 'నిక్కంపు నీలంపు మణులు'. ఈ బాణీలోనే 'మున్నీ' లు 'రానీ'లు రాజకీయనీతులు వెలిశాయి.

ఈ కోవకు చెందినవె 'హైకూ' లు వీటిలో సంక్షిప్తీకరణ పతాకస్థాయి కి చేరింది. ఇందులో అక్షర విస్తీర్ణత 17,(21) ఉదాహరణ చూడండి:

చినుకే

ఆకాశం నుంచి దిగి వచ్చి

చిగురై

లేతగా నవ్వింది

It is the content not the form that makes ' HAIKU'.

'నానీ'ల లాగే 'హైకూ'లలో సత్యాన్వేషణాపరత్వంతో, ఉపదేశ కంఠం తో కాక అనురాగ స్పర్శతో చెప్పాలనే తాపత్రయం కనబడుతుంది.

మరో విశ్లేషణ: ఇంద్రియానుభావాల ద్వారా మనల్ని ప్రకృతిజిజేర్చడం! హైకూల ముచ్చటలో మరో రెండు అసిపుత్రికలు (చాకులు)

కాల పత్రం మీద

కాలతీత సిరాతో

రాసినప్పుడు, ఏర్పడిన

చెత్రం పేరు మనిషి.

భాష్పాలు

కళ్ళలో పూచే

అపురూప

పుష్పాలు.

ఈ హైకూలకు పుట్టిల్లు జపాను దేశం. జపానులో మొలకెత్తి విరిసిన హైకూల తొలి సంపుటి లో ప్రధమ పాదం

**A FROG JUMPS**

**INTO A POND**

జపానీయుల కళాత్మతకు హారతులీ హైకూలు.

'శ్రీ వాణీ గిరిజాశ్చాయ' అను భారత తొలి శ్లోకశకలం మందాకినిలో మందారం కాగా పై హైకూ పాదం కొలనులోని కలువ ఆర్షసాంప్రదాయానికి సాధారణీకరణ - కదండీ! హైకూల సేకరణ రాజమండ్రి - తల్లావఝ్ఝుల పతంజలి శాస్త్రిగారి కార్యాలయంలో! ద్వా.నా. శాస్త్రి గారు వారి తెలుగుసాహిత్య చరిత్రలో (1998) నానీలను తాకారు.

నన్నయ కవితాభాగంలో తుది ఉత్పలం (శారదరాత్రు) తో వారి గంట మోగింది. దీనికి మూడు పద్యాల ముందు వారు ఒక చంపకమాలలో అంబుద ధ్వనిని వినిపించారు. 'అంబుద ధ్వనియు పల్వల భూముల భూరి దర్దురోత్కర రవముల్..' అంటూ కప్పల బెకబెకలను మేఘధ్వనితో మేళవించారు. వీటిని విశ్లేషిస్తూ మధునాపంతులవారు.

"కప్పకంతలో వినబడుటయనగా, అవి క్షుద్రతర కర్మవాసనల కడ వెలుగులను సూచించునని గుర్తింపవలెను" అన్నారు. [సూచిక: 3].

“కప్పలు పునర్జన్మకి ప్రతీకలు” అన్న సుభాషితానికి "కర్మ వాసనల కడవెలుగులు" అన్నది మధునాపంతుల వారి (శంకర) భాష్యం. కాదనగలమా!

మన ఆర్ష సాంప్రదాయం లోనే కాక చైనా, జపాను దేశీయుల సంస్కృతిలో (సంస్కృతుల్లో) కూడా కప్పలకు పెద్దపీటే వేశారు. ఈ మధ్య ' PRINCE AND FROG '

అనే చలనచిత్రం

యువత మనస్సుల్నీ జేబుల్నీ

కొల్లగొట్టలేదూ!

మండూక్య ఉపనిషత్తులో కప్పల స్పర్శ లేనందున భేకములు ఆది, అనాది కావటం వలన ఈ చిఱు చర్చని 'భేకోపనిషత్తు ' అని సంభావించడమయినది.

ఉపనిషద్ (సామీప్యం)

మానవీయత

సాధాకరణీయం

సామాజిక స్పృహ

సారూప్య సాయుజ్యాలకు తొలిమెట్టు. ప్రధమ సోపానం.

అనుశ్రుతి: కే 'మిధోసాయీ ' అని మరో పేరు. 'మైథాలజీ' కి ఆధునిక దృష్టితో గావించిన పరిష్కరణ. 'PARATIDS ' అనే పదానికి బ్రౌణ్య నిఘంటువు గోధుమకప్ప మండూకము అని అర్థం చెప్పింది; వీటి కళ్ళవెనుక గ్రంధులు- అంటారు ఈగ్రంధులు ద్రావకం మీద స్విట్జర్లాండు లోని BASEL విశ్వవిద్యాలయ

PHARMACY శాఖలో పరిశోధనలు జరిగాయి. వీటిని TOAD POISONS అంటారు. (ఈ మిశ్ర విశ్లేషణలో ఈ రచయిత చేయూత కించత్ మాత్రం.) మొన్ననే నవంబరు NATIONAL GEOGRAPHIC ప్రతిలో కప్పల చర్మంలో ALKALOIDS అనే TOXIC COMPOUNDS ఉంటాయనీ - ఇవి ఆత్మ సంరక్షణకి ఉపయోగపడతాయనీ ప్రకటించారు. అంతేకాక PEPTIDES కూడా కప్పల చర్మంలో ఉంటాయంటారు! ఇవి సృష్టి కుడ్యానికి, ఇటికెల వంటి 'AMINO ACIDS' సం యోగం వల్ల ఏర్పడతాయి. ఈ 'అనుశ్రుతి ' భేకఘోషకు శాస్త్రీయ పునాది.

**సూచిక:**


1. అనుశాసనిక పర్వం - ప్రచురణ Vol. 11 Reprint 2008 పుట: 341.
2. వ్యాస గౌతమి - అజో విభో ప్రచురణ 2004 పుట:115.
3. నన్నయ భారతి (తృతీయ) పొట్టి శ్రీరాములు విశ్వవిద్యాలయ ప్రచురణ 2001 పుట: 166.
4. నానీ, హైకూల సంపుటాలు 40 కి పైగా వెలువడ్డాయట.


---

## పరిశోషణం

డాక్టర్ వైదేహి శశిధర్

అనుకోకుండా ఏదో ఒకరోజు
అంతా ఖాళీ అవుతుంది.
అంచులదాకా నిండి
అతిశయంతో తొణికిసలాడే
యవ్వన కలశం తెలియకుండానే
నిశ్శబ్దంగా నిండుకుంటుంది.

ఏదో ఒక రోజు
ఒద్దికగా చెక్కిన పువ్వులతో
వయ్యారపు లతల సౌష్ఠవంతో
మెరిసే సౌందర్య కలశం
వన్నె తగ్గి తెల్లబోతుంది.

పాత ఛాయాచిత్రంలా
జ్ఞాపకాలలో మాత్రం
స్థిరంగా నిలిచిపోతుంది

---


**VISWAM FINANCIAL SERVICES**
FINANCIAL STRATEGIES FOR THE NEW MILLENIUM
**BUSINESS* EXECUTIVE *PROFESSIONAL *PERSONAL**

826 Inman Ave, Edison, NJ 08820
Phone:(732)396-4860, (732) 460-1335 Fax:(732)396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
Website: www.nmfn.com/thogaviswam

Our Financial Services Team is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients(Personal, Business, and Employer) quality Professional, Financial, Investment and Insurance Services. We are associated with the NORTH WESTERN MUTUAL LIFE and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

INSURANCE PRODUCTS
*Life Insurance
*Insured Savings/Investment Plans
*Disability Income Plan
*Estate/Second-to-die Plan
*Health Insurance Plan
*Long Term Care Plan
*Visitor's Medical Insurance

INVESTMENT PRODUCTS
*Stocks, Bonds, Mutual Funds
*CDs, Money Market Funds
Zero Coupon Bonds

RETIREMENT PLANS
*IRA, SEP IRA, ROTH IRA
*Pension Plan
*Profit Sharing Plan
*401 (k) Plan

*Funding Options
Securities & CDs

ANNUITIES
*Fixed & Variable
Annuities

# ప్రైవేట్ క్లాస్

\- చింతపల్లి గిరిజాశంకర్

**1964 గుంటూరు:**

సుశీల, సుధాకర్ ఒకే కాలేజీలో చదువుకోకపోయినా, పక్క పక్క కాలేజీల్లో చదువుకుంటున్నారు. ఆతను AC College, ఆమె Women's College. రెండిటికీమధ్య ఒక రోడ్డే అడ్డం. ఒకరిది అరండల్ పేట, ఇంకొకరిది కన్నా వారి తోట. ఒకరిది శాకాహార కుటుంబం, ఇంకొకరిది మాంసాహార కుటుంబం. ఒకరిది దక్షిణం, ఇంకొకరిది ఉత్తరం.

అయితేనేమి? వయసు ప్రభావమో, బ్రహ్మరాతో, మన్మధలీలో తెలియదు గాని వారిద్దరూ ఒకర్నొకరు చూసుకున్నప్పుడు ఏదో తెలియని అనుభూతి! నిద్ర పట్టక పోవడం, ఆకలి వెయ్యకపోవడం, ఒళ్ళు గగుర్పాటు ఇత్యాది లక్షణాలు. ఒకోసారి చెప్పటం కష్టం, దోమ కుట్టిందో ... ప్రేమ కుట్టిందో.

ఆరోజుల్లో యింకా ఆడా మగా ధైర్యం చేసి మాట్లాడుకునేవారు కారు. మనసులోని మాట నోటినుండి కాకుండా కళ్ళల్లో పలికేవి. Radio waves అనండి, Telepathy అనండి అవి వెళ్ళాల్సిన చోటికి వెళ్లి విషయాన్ని చెప్పేవి. మేఘ సందేశం అంటే ఇదేకాబోలు. కళ్ళల్లో పలికిన భాష కనుసైగల ద్వారా భావప్రకటన చేసేది. Hormone మహా ప్రహావాన్ని అరికట్టడం మానవ సాధ్యం కాదు. ముందు వెనకలు ఆలోచించే స్తోమత కోల్పోతారు. ఏం కులం అంటే ప్రేమికులం. ఏం మతమంటే **రెటమతం** అనే వయసులో పూర్వాపరాలు, కీడెంచి మేలెంచడాలు అన్నీ మాయమయి పోతాయి. అయినా తల్లితండ్రి చాటు బిడ్డలు వాళ్ళ మీద ఆధార పడిన పిల్లలు బరితెగించి ఏమీ చెయ్యలేరు. అందుచేత కళ్ళతోనే మాట్లాడుకుంటూ సినిమాలకి వెళ్లడం, చేరోకమూల కూచొని కళ్ళని సినిమాకి అప్పగించి, మనోఫలకమం మీద ఒకళ్ళతో ఒకళ్ళు యుగళగీతాలు పాడుకుంటూ ప్రేమ సముద్ర తరంగాలలో surfing చేశేవారు. సినిమా అయిపోయాక కళ్ళతోనే శలవు తీసుకుని ఎవరి ధృవానికి వారు భారంగా వెళ్ళేవారు. కాలేజి సాగిపోతున్నది గాని, **వీరి** చదువు బాగా సాగటం లేదని సుశీల అమ్మ, సుధాకర్ నాన్న కనిపెట్టారు. పాఠాలు కష్టం గా వున్నాయంటే సరే కాబోలని నమ్మారు. బి.య్యే. మూడో సంవత్సరం లోకి వచ్చేటప్పడికి పాఠాలు యింకా కష్టమైనాయి. వాళ్ళ ప్రేమ ఇంతింతై అంతంతై చూపులతో సరి పెట్టుకో లేక పోయింది.

ఎక్కడైనా ఒంటరిగా కలుసుకుని మనస్సు విప్పి మాట్లాడుకోవాలని తహతహలాడేవారు. ఎక్కడికి వెళ్తారు గుంటూరులాంటి చిన్న వూర్లో? రెస్టారెంట్స్ లేవు, పార్క్స్ లేవు, క్లబ్స్ లేవు. ఒకవేళ వున్నా ఎవరైనా చూస్తారేమో! చివరికి ఒక ప్లాన్ నచ్చింది. రైల్వే స్టేషన్, బస్ స్టాండు అయితే పర్వాలేదు కలుసుకోవడానికి. ఎవరైనా చూసి అడిగినా "మా ఫ్రెండ్స్ వస్తున్నారని" చెప్పొచ్చు. సరే కొన్నాళ్ళు రైల్వే స్టేషన్, బస్ స్టాండుల్లో ప్రేమోపాఖ్యానం జరిగింది. ఇంటికి వెళ్ళాక అమ్మా, నాన్నో అడిగితే ఏం చెప్పాలి? సుధాకర్ ఫర్వాలేదు . ఏదో ఫ్రెండ్స్ తో క్రికెట్ చుస్తున్నాననో, లేదా గుంట groundsలో కూచుని కబుర్లు చెప్పుకుంటున్నాననో బుకాయించే వాడు. సుశీల కి కొన్నాళ్ళకి సాకులు కరువైనాయి. చివరికి వాళ్ళమ్మ ఒకసారి నిలదీసి అడిగింది. "ఏమిటే ఈడొచ్చిన పిల్లవి, వేళాపాళా లేకుండా ఈ రాకలేమిటి అవటా" అని. సుశీలకి గబుక్కున గుర్తుకి రాలేదు. పైనుంచి చదువుల తల్లి జాలిపడింది. "ప్రైవేట్ క్లాస్ అమ్మా" అని నాలిక మీద సరస్వతీదేవి పలికింది. అమ్మగారికేం అర్ధం కాలేదు. "ఏడిచినట్టుంది ఈ చదువు" అని వంటింట్లోకి వెళ్ళింది.

మొత్తంమీద బి.య్యే.అయిపోయింది. విడిపోతామనే భయం తో కూడబలుక్కుని బి.ఈడీ లో చేరారు. ఇప్పుడింకా చేరువ య్యారు. ఒకే కాలేజి ఒకే కాంపవుండయినా అప్పుడప్పుడు వాళ్ళమ్మగారు, నాన్నగారు పెళ్లి సంగతి అడుగుతుండేవారు. "బి.ఈడీ. అవ్వనీ" అని ఇద్దరిదీ ఒకే సమాధానం. అప్పుడప్పుడు సుశీల వాళ్ళమ్మ అనుమానంగా అడుగుతుండేది, "ఇంత ఆలస్యం అయిందేమిటే" అని. "ప్రైవేట్ క్లాస్" అని తడుము కోకుండా చెప్పేది సుశీల. బి.ఈడీ లో ప్రైవేట్ క్లాస్ ఏమిటే? ఇంక మీరేం పాఠాలు చెప్తారు పిల్లలకి" అని ఆమె ముక్కు మీద వేలేసుకున్నారు అమ్మలిద్దరూ.

**1968 ఇంకా గుంటూరే:**

ఇద్దరూ బి.ఈడీ. పూర్తిచేశారు. ఉన్నవూర్లో లోనే యిద్దరికీ వుద్యోగాలొచ్చాయి. నిలబడ్డానికి తమ కాళ్ళు పనికొస్తున్నాయి. మన్మధుడికి హుషారొచ్చింది. అయిదు బాణాలు ఒకేసారి వదిలాడు. ఉక్కిరిబిక్కిరై పోయాయి అమాయక ప్రాణాలు. పెళ్లి చేసుకుందామని నిశ్చయించుకున్నారు.

ఇంట్లో ఈ వార్త తెలియజేశారు. అటు ఇటు అమ్మ నాన్న మండిపడ్డారు. సుధాకర్ నాన్న లుబ్ధావధాన్లు అగ్ని హోత్రావధానులయ్యాడు. కులమన్నారు, గోత్రమన్నారు, పరువన్నారు, ప్రతిష్టన్నారు, ప్రాణాలు తీస్తామన్నారు. సుశీల, సుధాకర్ ఈ ఉపద్రవం ముందే ఊహించుకుని ఒక ఉపాయం తో వచ్చారు. సుశీల చెప్పింది. "మీరు మమ్మల్ని చంపితే ఇద్దరు కాదు చచ్చేది, ముగ్గురు, నాకిప్పుడు మూడో నెల."

పిడుగు పడింది. పెద్దలందరూ మూర్ఛపోయారు. తేరుకున్నాక నలుగురు గుసగుసలాడుకున్నారు. మంచి చెడు ఆలోచించి "రిజిస్ట్రీ పెళ్లి ఎందుకర్రా? మాకు మాత్రం ఇంకా ఎవరున్నారు? అని గుట్టు చప్పుడు కాకుండా రామాలయంలో పెళ్లి చేసారు. ఎక్కువమంది బంధువుల్ని (కాకుల్ని) పిలవకుండా. పెళ్ళయిన రెన్నెల్లకి అత్తగారు, అమ్మ కూచోపెట్టి సుశీల నడిగారు "ఎప్పుడే కనేది? సీమంతం చేద్దామని" సుశీల నవ్వింది. "కొడుకు పేరు సోమలింగం" అంది. అందరు ముక్కున వేలేసుకున్నారు. "ఓసినీ అసార్ధం కూలా, ఎంత నాటకమాడావే!" తర్వాత తొమ్మిది నెలలకి సుశీల నిజంగానే ప్రసవించింది ఆడపిల్ల. (అబద్దాలాడిం దిగా మరి). అందరు మహాలక్ష్మిలాగుందన్నారు. ఆ పేరే ఖాయం చేశారు "మహాలక్ష్మి" అని.

సంవత్సరాలు దోర్లిపోతున్నాయి రాజకీయ నాయకులు పార్టీలు ఫిరాయిస్తున్నారు. వాతావరణం అతివృష్టి అనావృష్టి మామూలే. గుంటూరు లో ఇప్పుడు మంచినీళ్ళు వారానికి రెండు సార్లే ఇస్తున్నారు. అయితేనేం అందరూ టివీలు కొనుక్కుం టున్నారు. సెల్ ఫోన్లులు వాడుతున్నారు. ఆడవాళ్ళు మోపెడ్ లు నడుపుతున్నారు. మహాలక్ష్మి పెద్దదై Women's college లో బి.య్యే. చదువుతున్నది.

**1986: మళ్ళీ గుంటూరే!**

మహాలక్ష్మి ఈ మధ్య కాలేజి నుంచి వెంటనే ఇంటికి రావటం లేదు. అన్నం కుడా సరిగ్గా తినడం లేదు. ఆలస్యం గా రావడం, రూం లో కెళ్ళి టివి ముందు కూచోడం. ఒక రోజు సుశీల నిలదీసి అడిగింది "ఏమిటమ్మా! ఈమధ్య రోజూ ఆలస్యంగా వస్తున్నావు college నుంచి?" మహాలక్ష్మి చెప్పింది "ప్రైవేట్ క్లాస్ అమ్మా!"

ఆరోజు భోజనాలయ్యాక సుశీల, సుధాకర్ బయట వెన్నెల్లో కూచుని, రేడియో పాటలు వింటూ తమలపాకులు వేసుకుం టున్న వేళలో, సుశీల నెమ్మదిగా సుధాకర్ తో అన్నది "అమ్మాయి ప్రైవేట్ క్లాస్ లకి వెళ్తున్నది. పెళ్ళిచేస్తే మంచిది. సుధాకర్ ముందు గగుర్పాటు పడ్డాడు. తర్వాత కనుబొమలు ముడిచి సుశీల వంక చూశాడు ప్రశ్నార్థకంగా. తర్వాత జ్ఞానిలా కళ్ళు పెద్దవి చేసి "సరే తథాస్తు" అన్నాడు. అదోలా నవ్వుతూ. సుశీల చిరునవ్వు నవ్వింది. తథాస్తు అన్నాయి పైనున్న దేవతలు. చందమామ, పాలవెన్నెల, కాదు, మురిపాల వెన్నెలు కురిపించారు

**పిట్ట సాయం**

రాము సరదాగా చేపలు పట్టడానికి వెళ్లాడు. తీరా నది ఒడ్డికెళ్లాక చూసుకుంటే గలానికి అవసరమైన ఎరలు తీసుకురావడం మరిచి పోయినట్టు అర్థమైంది. దూరంగా ఓ చిన్న పిట్ట ఎరను తింటుండం చూశాడు. ఒడుపుగా దాన్ని పట్టేసి ముక్కున ఉన్న ఎరను లాక్కు న్నాడు. కాస్తంత ఆలోచిస్తే దాని నోటి దగ్గర కూడు తాను బలవంతంగా తీసేసికొన్నట్లు అనిపించింది. తన దగ్గరున్న విస్కీని కాస్తంత దానికి పట్టించాడు. దాంతో తన గిల్టీ ఫీలింగ్ తొలగిపోగా తాపీగా చేపలు పట్టేందుకు ఉపక్రమించాడు. కాసేపాగాక ఎవరో వెనక పొడుస్తున్నట్లు అనిపించింది. వెనక్కి చూస్తే అదే పిట్ట.... ముక్కున మరో మూడు ఎరలతో!!!!

# నర్సింగ్ హోం లో నానమ్మ

- ఉమ ఇయ్యుణ్ణి

“ఆర్ వి నాట్ గోయింగ్ టు సీ నానమ్మ టుడే?“ ఎనిమిదేళ్ళ రాహుల్ మాటలకి ఆశ్చర్యంగా చూసింది సునీత.

గత రెండు సంవత్సరాలుగా, వీలైనంతవరకు ప్రతి శుక్రవారం సాయంత్రం ఏడుగంటలకల్లా విధిగా నర్సింగ్ హోం లో వున్న అత్తగార్ని చూడటానికి వెళ్ళినప్పుడల్లా ఆరేళ్ళ స్నేహని, ఎనిమిదేళ్ళ రాహుల్ ని తీసుకెళ్ళడం తనకీ రఘుకి అలవాటు. తనతో బయటకు వస్తున్నాడే తప్ప తన కొడుకు రోజులు గుర్తు పెట్టుకుంటాడని ఎప్పుడూ తోచలేదు డాక్టరు సునీతకి.

తను ఇండియాలో మెడిసిన్ చదువుకుంది. అంతకు ముందే అమెరికాలో రెసిడెన్సీ పూర్తిచేసిన రఘు సహాయంగా ఉంటారని తలితండ్రుల్ని రమ్మన్నాడు. అప్పటికే ఉద్యోగం నుంచి రిటైరయిన రాఘవరావు భార్య సుశీలతో సహా వచ్చి కొడుకు కోడళ్ళకు సహాయంగా వున్నారు. తమది అంటూ వున్న ఇల్లు, స్నేహితులు, బంధువులు ఉన్న హైదరాబాదు వదలి రావడం మొదట్లో చాలా కష్టంగానే అనిపించేది ఇద్దరికీను. ఇంకా సుశీలకయినా వంటపని, పసిపిల్ల పని వుండేవి. అతనికి మాత్రం కంప్యూటర్ గతి అయింది. ప్రొద్దున్న ఏడింటి నుంచి టైమ్స్ ఆఫ్ ఇండియా, హిందూ, ఆంధ్రభూమి, అంధ్రజ్యోతి తో సహా అన్ని పేపర్లూ చదివేసినా పన్నెండు కూడా అయ్యేదికాదు. భార్య మనవరాలితోనూ, వంటపని తోనూ కుస్తీ పడుతుంటే జాలివేసేది కాని, తమ స్వంత ఇంట్లో ఒక్కపని కూడా చేయడం అలవాటు లేనందున అతి కష్టం మీద పిల్లనాడించటం నేర్చుకున్నాడు. ఇద్దరికీ ఆరోగ్యం బాగుండడం వలన మొదట్లో ఏ ఇబ్బందీ రాలేదు.

శనాదివారాలు రాగానే కొడుక్కో, కోడలికో నైట్ డ్యూటీ లేకపోతే పిల్లల్ని తీసుకుని కనీసం వాకింగ్ కయినా వెళ్ళేవారు. లేకపోతే సుశీల, రాఘవరావులు పెద్ద పిల్లవాడు ట్రై సికిల్ మీద వెళ్తుంటే వెనక్కే వెళ్ళేవారు.

ఇది ఈ రోజుల్లో అమెరికాలో జరుగుతున్న సాధారణమైన కథ. కాని సమస్య ఆ తరువాతే మొదలవుతోంది. క్రమంగా వయసు పై పడడమే కాని తరగడమంటూ వుండదుగా. ఏ ఇద్దరు పెద్దవాళ్ళు కలిసినా ఇదే సంభాషణ.

గ్రీన్ కార్డు తీసుకున్నారా?

మరి ఆరోగ్యం పాడవుతే ఎలాగా?

ఇవి ప్రతి కుటుంబంలోను రగులుతున్న ప్రశ్నలే.

ఎంతో ఆరోగ్యంగా ఉన్న రాఘవరావు అనుకోకుండా హార్ట్ ఎటాక్ వచ్చిహఠాత్తుగా పోయాడు. సుశీలకు ప్రపంచమంతా ఒక్కసారి చీకటి అయిపోయింది. అయోమయంలో ఒక నెల గడచిపోయింది. పోనీ వెనక్కి ఇండియా వెళ్లి పోదామంటే వున్నది ఒక్క కొడుకే కదాని సమస్తం అమ్మేసుకుని అమెరికా వచ్చేసారు. ఇన్నేళ్ళు ఎంతో బాగా జరిగింది. తాము కూడా కొడుకు, కోడలితో బాటు వాళ్ళ స్నేహితులకి, వాళ్ళ పని వత్తిడికీ అలవాటు పడిపోయారు. పిల్లలిద్దరూ కూడా ఎంతో అలవాటు అవడం వలన తాను ఇండియా గురించి దాదాపు మర్చిపోయింది సుశీల. ఏ మూడేళ్ళకో ఓ సారి వెళ్ళినా నెల, నెలన్నరలో వెనక్కి వచ్చేసేవారు. ఇప్పుడు అనుకోకుండా వంటరిదయిపోవటంతోటి, సుశీలకి జీవితం మీదే ఇచ్ఛ పోయింది. చాలా విచిత్రంగా ప్రతి విషయం మర్చిపోవడం, స్టవ్ వెలిగించి దాని మీద పెట్టిన గిన్నె కాలిపోయనా పట్టిచుకోకపోవడం గమనించిన సునీతకి అత్తగారి ఆరోగ్యం విషయం ఆందోళన కలిగించింది. ఇలాగే ఒకరోజు స్నేహ స్కూల్ నుంచి ఇంటికొచ్చాక, చాక్లెట్ మిల్క్ కలిపి ఇచ్చి పాలు తీసికెళ్ళి ఫ్రిజ్ లో బదులు షెల్ఫ్ లో పెట్టడం చూసిన సునీతకి నిజంగా భయం పట్టుకుంది. మెల్లిగా భర్తతో చెప్పాక అతనికీ ఏం చేయాలో పాలుపోలేదు. తన ఫ్రెండ్ ఒక న్యురాలజిస్టు దగ్గరకు తీసుకునివెళ్లాడు.

భర్త పోయిన వంతరితనంలో ఆవిడకి ఎర్లీ డిమెన్షియా మొదలయి ఉండచ్చనీ, కొంచెం జాగ్రత్తగా వుండమనీ చెప్పాడు అతను. ఎంతో ఉత్సాహంగా వుండే తల్లి అలాగ అయిపోవడం రఘు భరించలేక పోతున్నాడు.

ఇలా కొన్ని నెలలు గడిచి, చివరికి ఆవిడని ఇంట్లో ఒక్కర్తిని ఉంచడం క్షేమం కాదని నిర్ణయించుకున్నారు. తామిద్దరూ డాక్టర్లయినా, ఇంట్లో మనిషిని పెట్టుకోవడం సాధ్యమనిపించలేదు. ఎంతో కష్టం మీద ఆవిడని నర్సింగ్ హోంలో పెట్టడానికి

నిర్ణయించుకున్న రోజున అందరికీ కన్నీళ్ళతోనే తెల్లవారింది. చిన్న పిల్లలిద్దరూ కూడా బెంగపడిపోయారు. అందుకని విధిగా ప్రతి శుక్రవారం సాయంత్రం పిల్లలిద్దరినీ తీసుకుని వెళ్ళేవారు. నర్సింగ్ హోం లోపల ఆవిడ గదికి రానీయక పోయినా పిల్లల్ని ముందు లాబీలో వున్న వెయిటింగ్ రూం కి రానిచ్చేవారు. ఆరోజు మాత్రం హాస్పిటల్ లో రెసిడెంట్ల డిన్నరని అత్తగార్ని చూడడానికి వెళ్ళలేకపోతే, కొడుకడిగిన ప్రశ్నకి సునీతకి చాలా బాధనిపించింది.

ఇలా ఎన్ని కుటుంబాలు? ఇది కథ కాదు. ఈ రోజుల్లో దాదాపు ప్రతి ఇంటి నుండీ కూడా ఒకరో, ఇద్దరో పిల్లలు అమెరికాలో సెటిలయి పోతున్నారు. ముఖ్యంగా ఇండియా నుండి, అందునా ఆంధ్ర ప్రదేశ్ నుండి వలస వచ్చి ఉండిపోతున్న వారి సంఖ్య, ఆలోచించ తగినట్లుగానే వుంది. దాదాపు ఏభయి, అరవై ఏళ్ళు పెరిగిన వాతావరణం, సంప్రదాయాలు వదులుకోవడం పెద్దలకెంత కష్టమో, అమెరికాలో వున్న ఉద్యోగ సౌలభ్యాలు, వసతులు వదులుకుని ఇండియా వెళ్ళిపోవడం పిల్లలకీ అంత కష్టం.

ఆరోగ్యం బాగున్నంత సేపు చిన్న చిన్న సర్దుబాట్లు మాత్రమే సమస్య అయినా, ఒకసారి ఆరోగ్యం పాడవుతే సుశీల లాంటి వాళ్ళ భవిష్యత్తు ఏమిటి? అటువంటి స్థితిలో ఇండియాలో మాత్రం వంటరిగా బ్రతకగలరా, ఇక్కడున్నవారికి మనశ్శాంతి వుంటుందా? అలాగని ఇక్కడ వుండిపోతే నర్సింగ్ హోం లు దిక్కవుతాయా?

ఇవన్నీ ఎన్ని ప్రశ్నలు? వ్యక్తిగతంగా ఎవరికివారు నిర్ణయించుకోవాల్సిన విషయమయినా, ఇది క్రమంగా సామాజిక సమస్య తరగతికి ఎదుగుతోంది. పరిష్కారాలు సులభం కాక పోయినా ఆలోచించవలసిన సమస్యలివి.

మరి మీరేమంటారు??

## ఎన్నాళ్ళకో

**వై. ముకుంద రామారావు**

జీవితాలు వేరైపోయాక
మరచిపోలేని మిత్రులైనా
ఎక్కడున్నారో ఏమో

జీవితకవిత్వం లో వారు
మొదటి కవితలే అయినా
ఎన్ని గుర్తున్నాయిపుడు?

విశాలమైన జ్ఞాపక మైదానంలో
ఆకాశం భూమి సముద్రం అన్నీ
అలానే ఉన్నాయి
మరణించిన వారు మట్టిలో కలిసి
పోయినట్లు
జ్ఞాపకాల ఆకాశంలో
దూరమై పోయిన మిత్రులు

ఎప్పుడో కలల్లో ఎవరో ఒకరు
మాటాడతారు
ఆలోచనల్లో మనసుకు
వినబడతారు

గతించిన ఎన్నాళ్ళకో ఎవరో
చెబుతారు
ఆ బాధలో ముంచిన నిస్సహాయ
నిట్టూర్పు
ఎవరికి చేరేను??

సమయం అస్థికల్లో జ్ఞాపకాలు
ఏ ఏ చెట్లకు వేలాడుతుంటాయో
ఎపుడెపుడు ఎలా
ఎగిరిపోతుంటాయో

## మానసిక వేదన

"మానసిక వేదన తగ్గడానికేమైనా tablets ఉన్నాయా uncle" shop అతడిని అడిగాడో కుర్రాడు. "ఇవిగో బాబూ.. ఈ బిళ్ళలు రెండు వేసుకుంటే ఎలాంటి మానసిక వేదనైనా చిటికలో మయమౌతుంది" బిళ్ళలిస్తూ అన్నాడు షాపతను. "Thanks uncle" వెళ్తూ అన్నాడు కుర్రాడు."ఇంతకూ ఎవరికో చెప్పలేదు?" అన్నాడు షాపతను.

"మా నాన్నకే. ఇవాళ నా progress report చూపించాలి, వస్తా" వెళ్ళాడు కుర్రాడు.

# మంచు కురిసిన వేళ

**మాలతి నిడదవోలు**

విస్కాన్సిన్‌లోనో న్యూజెర్సీలోనో కాదండీ. నేను చెప్తున్నది టెక్సస్‌లో. నేను దక్షిణానికి తరలిపోతున్నానన్నప్పుడు ప్రతి ఒక్కరూ అక్షరాలా ప్రతిఒక్కరూ "ఆహా, మంచులేని మంచిచోటికి మారిపోతున్నావు," అన్నారు అదేదో బ్రహ్మపదం అయినట్టు. అంతే కానీ ఒక్కరంటే ఒక్కరయినా అన్లేదు "జాగ్రత్త సుమండీ, అక్కడ కూడా మాయదారిమంచు మిమ్మల్ని గాభరా పెట్టేగలదు, అప్పుడు మీరే విచారిస్తారు" అని. హుమ్.

నాలుగురోజులయింది వీధిలో అడుగెట్టి. "నువ్వే మీ విస్కాన్సిన్ మంచు మోసుకొచ్చేవు మాప్రాణాలమీదకి," అంటూ నన్నే దెప్పుతున్నారు నా సన్నిహితులు. నిజం చెప్పొద్దూ మంచు కురిసినవేళ మొదటిరోజయితే నాకు మహ హుషారుగా ఉండింది కానీ గత మూడురోజులనించే నరకం మొదలయింది. నాలుగ్గోడలమధ్యా కూచుని పరమ నిదానంగా నత్తగుల్లల్లా ఈడుస్తూనో ఏడుస్తూనో పోతున్న కార్లని చూస్తుంటే చిరాకేస్తోంది. "నీకేం హాయిగా మంచిపెదరులోకెళ్ళిపోతున్నావు" అంటూ కుళ్ళుకుంటున్నట్టు అన్నవారందరినీ పట్టుకు, "ఏదీ మంచి పెదరు, చూపించండి" అనాలనిపిస్తోంది. విస్కాన్సిన్ అక్టోబరే నవంబరూ, డిసెంబరూ, జనవరిలోకి కూడా కొనసాగిపోతోంది కిందకీ మీదకీ టెంపరేచరయితే మారుతోంది కానీ పూర్తిగా వదిలేట్టు లేదు చాదస్తపుమనిషి పెట్టే నసలా. చెప్పేను కదా నేను అడుగెత్తు మంచులోనూ మోకాల్లోతు నీళ్ళలోనూ కూడా బండి నడిపిన ధీరసారధిని. అలాటిది ఇప్పుడు బయట అడుగుపెట్టడానికే బెరుకు. ఎందుకా? అలా అడగండి చెప్తా … నాకు లేని భయాలు నా నేస్తులూ ఇతర చాదస్తులూ నూరి పోసేసేరు నాకు.

"నీ పిరికితనం ఒప్పుకోలేక వాళ్ళనీ వీళ్ళనీ ఆడిపోసుకోడం, తప్పులెన్నువారు … హీ, హీ"… అంటారా? హుమ్. మరే తప్పులెన్నువారు … నాదసలే తిరిగే కాలు. తిట్టేనోరు లేదు కానీ కొంతవరకూ చేసే చెయ్యే … ఇలా 12 బై 14 గదిలో అదే సోఫాలో అదే దృశ్యం చూస్తూ గంటలతరబడీ రోజులతరబడీ కూర్చోడం నాకు చాలా కష్టంగా ఉంది. హృదయవిదారకం అని నామీద నాకే జాలేస్తోంది. పోనీ భారీ ఎత్తున వంటలు చేసేద్దాం, ఆ కూరలు తరుక్కోడాలూ, గిన్నెలు కడుక్కోడాలూ - కొంత కాలక్షేపం అనుకుంటే అదీ కుదర్లంలేదు. ఈ ఊళ్ళో దేశవాళీ కూరలు - గోరుచిక్కుడుకాయలూ, పొట్లకాయలూ, బీరకాయలూ, దొండకాయలూ -- ఎంచక్కా తాజా తాజాగా దొరుకుతుంటే రాజాలా అవి తినక ఫ్రీజు చేసినవి కొండమేవిటని ఫ్రోజెనువి కొనడం మానేశాను. అందాకా చూసుకోలేదు గానీ సరీగ్గా మంచు ముమ్మరంగా కురిసినరోజునే మాయింట్లో కూరలకి కరువొచ్చింది. "కూరలు నిండుకున్నప్పుడే మంచు కురియును" అని పాడుకోడానికి మనసొప్పడంలేదు కానీ ఉన్న పరిస్థితి అదే. - వాన పడ్డప్పుడే గొడుగు పట్టుకెళ్ళడం మరిచిపోయినట్టు. బట్టలుతుక్కుందాం అంటే, "ఎనెర్జీ పొదుపుగా వాడండి. వాషరు వాడకండి. హెయిర్ డ్రయరు వాడకండి, ఎలెక్ట్రిసిటీతో వాడేవన్నీ ఆఫ్ చేసేయండి" అంటూ ఊరంతా గోలెత్తిపోతోంది.

కూచున్నచోటునించే చుట్టూ కలయచూశాను - నేను వాడే వస్తువులు - స్టౌ, మైక్రోవేవ్, ఫ్రిజ్, టీవీ, కంప్యూటరు - నాబతుకుంతా వీటిచుట్టూతానే పరిభ్రస్తూ ఉంటుంది. ఇవి లేకపోతే నాకు బతుకే లేదు. కారుంది కానీ అది కూడా ప్రస్తుతపరిస్థితుల్లో నిరుపయోగమే.

నిజానికి విస్కాన్సిన్ మంచుతో పోలిస్తే ఇక్కడ పడ్డ మంచు టుప్పుటుప్పు తొలకరి చినుకుల్లా చూపుకి గట్టిగా ఆనదు కూడానూ. అయినా ఈమంచుకే స్కూళ్ళు మూతపడిపోడిపోయేయి. రోడ్లమీద కార్లు ఢీకొట్టుకునేస్తున్నాయి డిమాలిషన్ డెర్బీలోలా … నాకైతే ఎంత నవ్వుగా ఉందో. టీవీలో కుండపోతగా, కుప్పలుతిప్పలుగా విస్కాన్సిన్నించి న్యూజెర్సీవరకూ కురుస్తున్న మంచుకొండలూ వాటిల్లో ఇరుక్కుపోయిన బళ్ళూ చూస్తుంటే ఆహా ఏమి వారి భాగ్యము అని కూడా అనిపించింది క్షణకాలం. వెంటనే అయ్యో, తప్పు తప్పు నాకు నేనే బుద్ధి చెప్పుకుని, లెంపలేసుకుని, ఆమంచుగుట్టల్లో ఇడుములు పడుతున్న సాటిమానవులకోసం కొంచెంసేపు బాధ పడ్డాను. ఆతరవాత టెక్సనులందరూ జీవితంలో

ఒకసారి విస్కాన్సిన్ వింటరు అనుభవించాలి అని ఒక రూలు పెట్టేయాలని ఇక్కడ గవర్నరుకి ఓ తాఖీదు పంపుకుందాం అనుకుంటున్నాను. ...

లేదులెండి. నిజానికి అంత సౌఖ్యమేమీ కాదిక్కడ. ఇక్కడ పడ్డ రెండంగుళాల మంచూ ఎత్తిపోసుకకోడానికి తగిన ప్లోలు అవీ ఉండవుట. అంచేత గడ్డ కట్టుకుపోయి ఐస్ రింక్ లా ఉన్నాయి పార్కింగ్ లాటులూ, రోడ్డలూను. అన్నట్టు చెప్పేనా, టెనిస్ తరవాత నాకు అంతగానూ ఇష్టమయిన స్పోర్టు ఐస్ స్కేటింగ్. టీవీలో ఫిగర్ స్కేటింగ్ చూసినప్పుడల్లా అనుకుంటాను నేను కూడా స్కేటింగ్ నేర్చుకోవాలని. ఆ వెంటనే మంచులో పడి చెయ్యి విరగ్గొట్టుకున్న దుర్దినం కూడా గుర్తొస్తుందనుకోండి. (అన్నట్టు నేను విరగ్గొట్టుకోలేదు. చెయ్యి దానంతట అదే విరిగింది అందు నా సంకల్పం లేదని గమనించాలి.)

కిటికీలోంచి గడ్డకట్టుకుపోయిన మంచు చూస్తూ మరోసారి అనుకున్నాను ఎంచక్కా నేను ఐస్ స్కేటింగ్ చెయ్యగలిగితే, మిషెల్ క్వాన్ లా triple axle, double toe కుప్పిగంతులేసుకుంటూ వెళ్ళి అత్యవసరంగా రెండు కూరలయినా తెచ్చుకుని ఉండేదాన్ని కదా అని ...

మొత్తంమీద ఇలా నాలో నేను చాలా విచారణలు చేసుకుని, మరియు గుండె దిటవు చేసుకుని, వెన్ను చరుచుకుని, “ఒస్, ఏమవుతుంది, మహా అయితే పడి మరోసారి కాలో చెయ్యో విరగ్గొట్టుకుంటాను, అంతే కదా, పైగా ఇక్కడ ఏ పొన్నమ్మాళూ అక్కర్లేదు, సుధావాళ్ళింట్లో తిన్నగా ఉన్న కాలుమీద విరిగిన కాలేసుకుని రాజాలా జరుపుకోవచ్చు” అని సుళువులు చెప్పుకుని బయల్దేరేను. మరోసారి మనవి చేసుకుంటున్నా నేను నా కాలో చెయ్యో విరగ్గొట్టుకొనుటకే బయల్దేరుట లేదు. ఇది నాకు నేనయి చేసుకున్న నిర్ణయం కాదు. అలా జరగడానికి నేను అవకాశం కల్పించుకున్నాను అంటే కొంతవరకూ సమంజసమేలెండి.

తీరా బయల్దేరి తొలి అడుగు వేసినప్పుడు తెలిసింది నా టెనిస్ షూలు ఎంత అరిగిపోయేయో ... ఎడమకాలిమడమకి మంచు చల్లగా తగిలి ప్రాణం జివ్వుమంది.. కాలెత్తి చూశాను. మడమ 99.99 శాతం అరిగిపోయి ఉంది. ఇంతకాలం ఆ జోళ్ళేలా వేసుకు తిరుగుతున్నానా అని ఆశ్చర్యపోయేను కొంచెంసేపు. ఆ తరవాత అర్థం చేసుకున్నాను ఇప్పుడు అర్జెంటుగా కూరలతోపాటు జోళ్ళు కూడా కొనుక్కోవాలని. టైము చూస్తే పదిన్నర. ఆఫీసులవారు ఆఫీసుల్లోనూ, బజార్లుగెద్దలు మాలుల్లోనూ స్థిరపడిపోయి ఉంటారు ఈపాటికి. రోడ్లమీద కార్లు అతి తక్కువ ఉండే సుసమయమిది. నెమ్మదిగా కారు తీసి వీధికెక్కేను.

.... మామూలుగా ముప్పావుగంటలో ముగిసే బజారు ఇవాళ రెండు గంటల యాభై నిముషాలు పట్టింది. ఇంత చలిలోనూ చిరుచెమటలు కూడా పట్టేయి. మొత్తంమీద మంచులో కారు నడిపి నా పూర్వ వైభవం జ్ఞప్తికెలయించుకున్నాను. అహో, ఒహో ,,, నాకింకా పూర్వవాసనలు పోలేదు. పూర్వసువాసినులా అని అడక్కండి మరి. ఆ వైభవం ఇప్పుడు కూడా ఉందనే చెప్తున్నా. ఈభాగం మాత్రం మారలేదన్నమాట.

అయితే ఇక్కడ కూడా మామూలు మనబతుకుల్లో సర్వసాధారణమయిన ఐరనీ లేకపోలేదు. కూరలూ, జోళ్ళూ తెచ్చుకున్నాను, ఫ్రోజెన్ కూరలతో సహా. బయట టెంపరేచరు ముక్కుతూ మూలుగుతూ అరవైలలోకి వచ్చింది! అంటే మంచుపాతరేసుకున్న కూరల అవుసరం ఇక లేదన్నమాట, హతవిధీ!

నేను మంచులో కారు నడపగలను. మంచులో నడవగలను, అదేలెండి నా బ్రాండ్ న్యూ పాదరక్షలతో. అన్నట్టు చెప్పేనా? నా చేపాటికర్ర మాత్రం పారేయకుండా జాగ్రత్తగా తెచ్చుకున్నాను విస్కాన్సిన్నించి. అది పుచ్చుకు బయల్దేరితే ఎంత సరదాగా ఉందో .... స్కేట్ చేస్తున్నంత సంతోషంగానూ ఉంది!

**ఏడుపు**

"ఏమండీ.... నేను చచ్చిపోతే ఏడుస్తారా?" గారంగా అడిగింది భార్య. "హు... ఇప్పుడు నవ్వుతున్నాను గనుకనా..." అన్నాడు భర్త.

# SIDDHENDRA
KUCHIPUDI ART ACADEMY

Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

************************************************************************************************

**Shanthi Travel, Inc.**
194 Diamond Bridge Ave, Hawthorne, NJ 07506
Ph. 973-423-4444; Fax: 973-423-4459 Shanthitravel_99@yahoo.com

**IN MEMORY OF SHANTHI SRIKONDA**
**DECEMBER 27, 1941 - JUNE 11, 2001**

**Dear Nanamma:** Thatha tells us that you wanted to have a girl in the family for a long time
Every time you were at the store you went straight to girls' clothes section
Admiring the cute little dresses and stayed for a long time
We are glad that you were able to see Raina at the hospital
You were so proud and told all the doctors that she was your first grand-daughter.
We all love you so much and promise that we will take care of Thatha
Love – **Raina, Shanivi, Nalin & Vikram**

**Dear Amma:** We can't forget all the time you spent with us while we were growing up
You walked with us every day to school and waited for us to take us home after school
You made sure that we spoke our language at home and follow all our traditions
We are always thankful for being a wonderful role model. We promise you
We will continue teaching our children all that we learnt from you
You will always be in our thoughts and prayers and love you forever.
**Shashi, Sanjay & Susheel**

**Dear Shanthi:** Ten long years have passed since you left us all
You gave me the strength and courage to continue life as you wanted me to
Walking through the garden every day makes me feel that you are there helping me
Watching those lovely Roses bloom, looking at the happy faces of friends who
Love the beautiful flowers with all the radiant colors when they get them
It makes them remember your friendly and pleasant smile
Thank you for all the wonderful memories as we were growing up together
I will treasure them and grateful for all your patience, kindness and support
For ever loving, your childhood sweetheart **– Satya**

